

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే

పల్లె

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా : సంపుటి : 251 శుక్రవారం 30 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

పింఛన్ల పంపిణీలో టీడీపీ జోక్యం వద్దు:

- పింఛన్ల పంపిణీపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు వైసీపీ ఫిర్యాదు
- టీడీపీ నేతలు ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఆందోళన
- పంపిణీ కార్యక్రమానికి టీడీపీ నేతలను దూరంగా ఉంచాలని వినతి

2





కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుంది

- నగరి ఛైర్మన్ పీఠాన్ని కుట్రతో ఏకగ్రీవం చేసుకున్నారన్న రోజా
- ఛైర్మన్ ఏకగ్రీవంపై హైకోర్టులో పిటిషన్ వేశామని వెల్లడి
- టీడీపీకి తొత్తుగా మున్సిపల్ కమిషనర్ వ్యవహరించారని ఆరోపణ

2

రెబెల్స్ పై వెంటనే వేటు వేయండి

- పొత్తు ధర్మాన్ని తప్పనిసరిగా పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- ఎన్డీఏ రెబల్ అభ్యర్థులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశం
- అభ్యర్థులను కాకుండా ఎన్డీఏను చూసి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి



పొత్తు ధర్మాన్ని ఎలాంటి పునరాలోచన లేకుండా పాటించాల్సి ందేనని, ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్న రెబల్ అభ్యర్థులను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చిం చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... తాను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కలిసి ఎంతో శ్రమించి సీట్ల సర్దుబాటు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలకు దీనిపై సానుకూల సందేశం పంపామని, కాబట్టి ఓటర్లు అభ్యర్థులను కాకుండా ఎన్డీఏ కూటమిని

- మిగతా2లో

ఏపీ ఇంటర్ విద్యార్థులకు ఊరట..

- ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపు గడువు పొడిగింపు
- ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 10 వరకు అవకాశం
- రూ.1000 ఆలస్య రుసుముతో నవంబర్ 17 వరకు గడువు
- మరోసారి గడువు పొడిగించేది లేదని స్పష్టం చేసిన బోర్డు
- న్ని కాలేజీల నోటీస్ బోర్డులపై వివరాలు ఉంచాలని ఆదేశం

2





ఎంపీటీసీ ఏకగ్రీవాల్లో కూటమి ప్రభంజనం

2

చంద్రబాబు విజ్ఞప్తికి వెంటనే స్పందించిన తెలంగాణ ప్రభుత్వం

2



- అర్నబ్ తుపానుతో దెబ్బతిన్న ఏపీకి అండగా నిలిచిన తెలంగాణ
- సీఎం చంద్రబాబు విజ్ఞప్తికి రేవంత్ సర్కార్ సానుకూల స్పందన
- విద్యుత్ పునరుద్ధరణ పనులకు 500 మంది సిబ్బంది తరలింపు
- తుపాను కారణంగా 16 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు ధ్వంసం
- విపత్కర సమయంలో తెలుగు రాష్ట్రాల మధ్య అరుదైన స్నేహబంధం



తుపానుతో కోనసీమ జిల్లాలో వేలాది విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి

- సాయంత్రంలోగా విద్యుత్ పునరుద్ధరించాలని అధికారులకు ఆదేశం
- బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

2

తుపానుతో కోనసీమ జిల్లాలో వేలాది విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి

- అర్నబ్ తుపానుతో కోస్తా జిల్లాలు అతలాకుతలం
- వేలాదిగా నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు
- పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

2



రెబెల్స్ పై వెంటనే వేటు వేయండి

-మొదటిపేజీ తరువాయి

ని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చలో జోక్యం చేసుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముగ్గురు నేతలు కలిసికట్టుగా తీసుకున్న నిర్ణయంపై ప్రజలు, కార్యకర్తల నుంచి సానుకూల స్పందన వచ్చిందని అన్నారు. మంత్రులు కేవలం తమ నియోజకవర్గాలపైనే కాకుండా, వారికి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న జిల్లాల బాధ్యతలను కూడా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు బాధ్యత మంత్రులదేనని తేల్చిచెప్పారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తర్వాత పంచాయతీ, సొసైటీ ఎన్నికలు వస్తాయని, వాటికి ఇప్పటినుంచే సిద్ధం కావాలని సూచించారు. ఈ ఎన్నికల్లో ఏవైనా వివాదాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని, ఆ తర్వాత ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

చంద్రబాబు విజ్ఞప్తికి వెంటనే స్పందించిన తెలంగాణ ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

అర్నబ్ తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. తుపాను ధాటికి దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు సహకారం అందించాలన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి పట్ల రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే స్పందించింది. ఈ మేరకు ఏపీకి ప్రత్యేక బృందాలను పంపింది. అర్నబ్ తుపాను ప్రభావంతో అనకావల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం సహా పలు ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం, సుమారు 16,000లకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో వందలాది గ్రామాల్లో అంధకారం నెలకొంది. ఈ నేపథ్యంలో, విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఫోన్‌లో మాట్లాడి సహాయం కోరారు. ఏపీ సీఎం చంద్రబాబు విజ్ఞప్తిపై భట్టి విక్రమార్క వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించారు. ఆయన సానుకూలంగా స్పందించడంతో అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 మంది సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలను ఏపీకి పంపేందుకు ఏర్పాట్లు చేశారు. టీజీఎస్పీడీసీఎల్ నేతృత్వంలోని ఈ బృందాలు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌కు బయలుదేరి, కూలిపోయిన స్తంభాలు, తెగిపడిన తీగల మరమ్మతు పనుల్లో పాల్గొంటున్నాయి. ప్రస్తుతం ఏపీలో 1,700 మంది స్థానిక సిబ్బంది పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమవ్వగా, మరో 500 మందిని ఇతర డిస్కంల నుంచి రప్పిస్తున్నారు. వీరికి తోడుగా తెలంగాణ సిబ్బంది కూడా చేరడంతో పనులు వేగవంతమయ్యాయి. వీలైనంత త్వరగా, వీలైతే 24 గంటల్లోనే విద్యుత్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావడమే లక్ష్యంగా ఇరు రాష్ట్రాల సిబ్బంది కలిసికట్టుగా పనిచేస్తున్నారు.

పింఛన్ల పంపిణీలో టీడీపీ జోక్యం వద్దు:

-మొదటిపేజీ తరువాయి

పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుపెట్టుకుని తెలుగుదేశం పార్టీ నేతలు ఓటర్లను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని వైసీపీ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ తరుణంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు లేఖ రాసింది. క్టోబర్ 30వ తేదీన జరగనున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు జోక్యం చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తన లేఖలో కోరారు. పింఛన్ల పంపిణీని అధికార పార్టీ తమ ఎన్నికల ప్రచారానికి వాడుకునే అవకాశం ఉందని, దీనిని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. "పింఛన్ల పంపిణీ కార్యక్రమం పూర్తిగా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారానే జరిగేలా ఆదేశాలు ఇవ్వాలి. లబ్ధిదారులను అధికార పార్టీకి అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలను నిరోధించాలి. దీనిపై జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, ఎన్నికల అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేయాలి" అని లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పింఛన్ల పంపిణీ ప్రారంభం కాకముందే ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని అప్పిరెడ్డి కోరారు.

కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుంది:

-మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే వారు కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రంగా విమర్శించారు. నగరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె బైక్ ర్యాలీ, ఓపెన్ టాప్ వాహన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ అధికార కూటమిపై విరుచుకుపడ్డారు. "నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే పోటీ చేసి గెలవాలి కానీ, వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారు. నగరి మున్సిపల్ ఛైర్మన్ పదవిని కుట్రపూరితంగా ఏకగ్రీవం చేసుకున్నారు" అని ం న్‌ను తర్వాత ఎలా తిరస్కరిస్తారని ప్రశ్నించారు. ఈ ఏకగ్రీవాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశామని, తమకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని రోజా స్పష్టం చేశారు. గత రెండున్నరేళ్లుగా నగరిలో ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని, వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ ఎన్నికల్లో సైకిల్‌ను తుక్కు తుక్కుగా ఓడించి, కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.

ఏపీ ఇంటర్ విద్యార్థులకు ఊరట..

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంటర్ బోర్డు ఊరట కల్పించింది. 2027 మార్చిలో జరగనున్న ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును పొడిగించింది. వాస్తవానికి, ఫీజు చెల్లించేందుకు ఇవాళ్టితో (అక్టోబరు 29) గడువు ముగియనుండగా, విద్యార్థుల సౌలభ్యం కోసం ఈ నిర్ణయం తీసుకుంది. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 10వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని బోర్డు కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ గడువులోగా ఫీజు చెల్లించలేని విద్యార్థులకు మరో అవకాశం కూడా కల్పించారు. రూ.1,000 ఆలస్య రుసుముతో నవంబర్ 17వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని వెల్లడించారు. అయితే, ఇదే చివరి అవకాశమని, ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ గడువు పొడిగింపు ఉండబోదని బోర్డు అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి, నిర్దేశిత గడువులోగా ఫీజు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ పొడిగించిన గడువు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ చదువుతున్న రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులతో పాటు, గతంలో ఫెయిల్ అయిన వారు, ప్రైవేటుగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు కూడా వర్తిస్తుందని బోర్డు పేర్కొంది. విద్యార్థులు తమ కళాశాలల ద్వారానే ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. పరీక్ష ఫీజు గడువు పొడిగింపు సమాచారాన్ని విద్యార్థులందరికీ తెలియజేయాలని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలను ఇంటర్ బోర్డు ఆదేశించింది. ఈ వివరాలను తప్పనిసరిగా కాలేజీ నోటీస్ బోర్డులపై ప్రదర్శించాలని సూచించింది. చివరి నిమిషంలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు లేదా ఇతర ఇబ్బందులను నివారించేందుకు విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి చూడవద్దని అధికారులు సూచిస్తున్నారు. పరీక్ష ఫీజుకు సంబంధించిన కచ్చితమైన వివరాల కోసం విద్యార్థులు తమ తమ కళాశాలల యాజమాన్యాలను సంప్రదించాలని కోరారు.

ఎంపీటీసీ ఏకగ్రీవాల్లో కూటమి ప్రభంజనం..

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (ఎంపీటీసీ) ఎన్నికల్లో అధికార టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఏకగ్రీవాల్లో ప్రభంజనం సృష్టించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం రాత్రి ఏకగ్రీవమైన ఎంపీటీసీల వివరాలను వెల్లడించింది. మొత్తం 9,829 ఎంపీటీసీ స్థానాలకు గాను 1,985 స్థానాలు ఏకగ్రీవమైనట్లు ఎస్ఈసీ తెలిపింది. వీటిలో సింహభాగం కూటమి ఖాతాలోకే చేరాయి. మరో 58 ఎంపీటీసీ స్థానాలు కూడా కూటమి పరం కానున్నాయని అంచనా వేస్తున్నారు. మొత్తం 9,829 ఎంపీటీసీ స్థానాలకు గాను 20.78 శాతం, అంటే 2,043 స్థానాలు ఏకపక్షంగా ముగిశాయి. వీటిలో అధికార కూటమి ఏకంగా 1,934 స్థానాలను (94.66 శాతం) కైవసం చేసుకుంది. ఇందులో టీడీపీ 1,781, జనసేన 101, బీజేపీ 52 స్థానాలను దక్కించుకున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ కేవలం 93 స్థానాలకే పరిమితం కాగా, ఇతరులు 16 చోట్ల విజయం సాధించారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై కూటమి భారీ ఆధిక్యం సాధించింది. జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలోని 7 మండలాల్లోని 65 ఎంపీటీసీ స్థానాలకు గాను, 64 స్థానాలను కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. అలాగే, కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న 413 స్థానాలకు గాను కూటమి 338 స్థానాలు సాధించగా, వైసీపీ కేవలం 9 స్థానాలకే పరిమితమైంది. పల్నాడు జిల్లాలోనూ ఇదే హవా కొనసాగింది. అక్కడ 419 స్థానాలకు గాను 382 ఏకగ్రీవం కాగా, వాటిలో అత్యధికం కూటమికే దక్కాయి. ఈ ఏకగ్రీవ ఫలితాలతో రాష్ట్రంలోని 659 మండల పరిషత్‌లలో సుమారు 130 పరిషత్‌లు పోలింగ్ జరగకుండానే కూటమి ఖాతాలో చేరనున్నాయి. కాగా, కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో టీడీపీ, వైసీపీ మధ్య కుదిరిన అవగాహన మేరకు కొన్ని స్థానాలను పంచుకున్నట్లు సమాచారం.

తుపానుతో కోనసీమ జిల్లాలో వేలాది విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి

-మొదటిపేజీ తరువాయి

అర్నబ్' తుపాను కోస్తా జిల్లాల్లో, ముఖ్యంగా కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పెను విధ్వంసం సృష్టించింది. గంటల వ్యవధిలో వేలాది విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు నేలకొరగడంతో పలు ప్రాంతాల్లో జనజీవనం స్తంభించిపోయింది. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు, రహదారులపై చెట్లు విరిగిపడి రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వయంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. దెబ్బతిన్న రహదారులు, నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ఆయన, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వేల సంఖ్యలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని వెల్లడించారు. నేటి సాయంత్రానికల్లా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని, రహదారులపై పడిన చెట్లను తక్షణమే తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడటంతో పాటు, పంట నష్టం అంచనాలను వెంటనే ప్రారంభించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తుపాను బాధితులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మంతెన రామరాజు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మరోవైపు కోనసీమ జిల్లాలో తుపాను ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంది. వేలాది విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో విద్యుత్ శాఖ సిబ్బంది యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టారు. క్షేత్రస్థాయిలో అడ్డంకులను తొలగిస్తూ, దెబ్బతిన్న స్తంభాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేస్తూ అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. ప్రతి ఇంటికీ తిరిగి విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

తుపానుతో కోనసీమ జిల్లాలో వేలాది విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి

-మొదటిపేజీ తరువాయి

అర్నబ్' తుపాను కోస్తా జిల్లాల్లో, ముఖ్యంగా కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పెను విధ్వంసం సృష్టించింది. గంటల వ్యవధిలో వేలాది విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు నేలకొరగడంతో పలు ప్రాంతాల్లో జనజీవనం స్తంభించిపోయింది. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు, రహదారులపై చెట్లు విరిగిపడి రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వయంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. దెబ్బతిన్న రహదారులు, నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ఆయన, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వేల సంఖ్యలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని వెల్లడించారు. నేటి సాయంత్రానికల్లా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని, రహదారులపై పడిన చెట్లను తక్షణమే తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడటంతో పాటు, పంట నష్టం అంచనాలను వెంటనే ప్రారంభించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తుపాను బాధితులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మంతెన రామరాజు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మరోవైపు కోనసీమ జిల్లాలో తుపాను ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంది. వేలాది విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో విద్యుత్ శాఖ సిబ్బంది యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టారు. క్షేత్రస్థాయిలో అడ్డంకులను తొలగిస్తూ, దెబ్బతిన్న స్తంభాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేస్తూ అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. ప్రతి ఇంటికీ తిరిగి విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్.. తెలంగాణ సర్కార్‌పై తీవ్ర విమర్శలు!

-కరవు పరిస్థితులను చంద్రబాబు గొప్పగా నిర్వహించారన్న కేటీఆర్
-అక్కడ లేని కరవు తెలంగాణలో ఎందుకుందని ప్రభుత్వంపై విమర్శ
-కొండా సురేఖ ఏం చెప్పారో పూర్తిగా చూడలేదని వెల్లడి



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు కురిపించారు. తెలంగాణలో కరవు పరిస్థితులపై స్పందిస్తూ, పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన ప్రశంసించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ కంటే ఏపీలో ఎక్కువ కరవు ఉన్నప్పటికీ, చంద్రబాబు పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించారని కేటీఆర్ అన్నారు. పక్క రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటకలో లేని కరవు తెలంగాణలోనే ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది '30 శాతం కమీషన్ సర్కార్' అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని కూడా తెలిపారు. ఇదే సమయంలో, గతంలో తనపై చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పడంపై కేటీఆర్ స్పందించారు. 'నిజం నిలకడ మీద తేలుతుంది' అని వ్యాఖ్యానించారు. కొండా సురేఖ ఏం చెప్పారో ఇంకా పూర్తిగా చూడలేదని, ఆ వివరాలు చూశాక లీగల్ టీమ్‌తో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇటీవల ఒక వ్రతిక కూడా క్షమాపణ చెప్పిందని గుర్తుచేశారు. ముమ్ముందు తనపై ఫార్ములా-ఈ రేస్, విద్యుత్ కుంభకోణం వంటి తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని ఆయన అన్నారు. కాగా, అంతకుముందు మంత్రి కొండా సురేఖ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అప్పటి రాజకీయ పరిస్థితుల్లో భాగంగా, ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని, కేటీఆర్‌ను వ్యక్తిగతంగా బాధపెట్టే ఉద్దేశం తనకు లేదని ఆమె స్పష్టం చేశారు.

అర్నబ్ తుపాను అనంతర చర్యలు.. రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్!

-అర్నబ్ తుపాను అనంతర చర్యలు.. రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్!
-అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల వేగవంతం
-అంటువ్యాధుల నివారణకు పవన్ కల్యాణ్ ఆదేశాలు
-9 జిల్లాల నుంచి 475 మంది సిబ్బందితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు



అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని, ప్రజారోగ్యం విషయంలో ఎలాంటి ఆపద తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు త్వరగా నెలకొనేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలను వేగంగా అమలు చేయాలని ఆయన సూచించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు 9 జిల్లాల నుంచి మొత్తం 475 మంది సిబ్బందితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, వర్యావరణ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకుంటాయి. అదేవిధంగా, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి నాణ్యతను వరిశీలించేందుకు ప్రత్యేక వాటర్ టెస్టింగ్ బృందాలను కూడా రంగంలోకి దించారు. నీటి ద్వారా వ్యాధులు ప్రబలకుండా నివారించడం, పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగువరచడంపై ఈ బృందాలు దృష్టి సారిస్తాయి.

ప్రజల మద్దతుతో కూటమి విజయం ఖాయం..

-మారెడ్డి జయ భరత్ రెడ్డి!

లింగాల కదిలించే వార్త అక్టోబర్ 29

లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి సతీమణి, లింగాల మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి విజయమే లక్ష్యంగా అంబకపల్లె గ్రామంలో కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం జడ్పీటీసీ సభ్యుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ , లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ, కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి కి మద్దతు తెలిపి ఘనవిజయం అందించాలని కోరారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సహకారంతో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా.. కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అభివృద్ధి కొనసాగాలి.. సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలి.. కూటమి అభ్యర్థులు గెలవాలని అభ్యర్థించారు.





కమల్ అమృత్ వాణి-300 శ్లోకం.



స్వస్థస్పర్ధా గుణోన్నత్యై న పరాపకృతేర్భవేత్।
పరస్య విజయే హర్షః స్వవికాసస్య ప్రేరణమ్॥

తాత్పర్యం. పోటీలో ఎప్పుడూ ఇతరులను ఓడించడమనేది మాత్రమే ఉండకూడదు.మన సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవడానికి దాని నుండి ప్రేరణ పొందాలి. తోటి వ్యక్తి విజయం సాధించినప్పుడు అసూయతో కాకుండా నేర్చుకునే దృష్టితో చూడాలి.అతని విజయానికి దోహదపడిన సాధనలను పరిశీలిస్తే మన అభివృద్ధికి కొత్త మార్గాలు కనిపిస్తాయి. ఇతరులను వెనక్కి లాగడం వల్ల మన స్థాయి పెరగదు;మన నైపుణ్యాలను పెంచుకోవడం వల్లే నిజమైన పురోగతి సాధ్యమవుతుంది. ఆరోగ్యకరమైన పోటీలో పరస్పర గౌరవంఉంటుంది.తప్పులను సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది.ఇతరుల విజయాన్ని స్ఫూర్తిగా స్వీకరించే మనసు తన ఎదుగుదలకు తానే మార్గదర్శకమవుతుంది.

✍ కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

ప్రజా సమస్యలను పక్కనపెట్టి వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదు

-వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి వెంకట శివమ్మకు

మద్దతుగా సతీష్ రెడ్డి ప్రచారం

వేంపల్లె అక్టోబర్ 29 (కదిలించే వార్త):

వేంపల్లె మండలంలో జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి వెంకట శివమ్మకు మద్దతుగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి గురువారం ప్రచారం నిర్వహించారు. తొలుత వేంపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయనతో పాటు వేంపల్లి మాజీ సర్పంచ్, ఆయన సోదరుడు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి వెంకట శివమ్మను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనించాలని సూచించారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, అధికారులను ఉపయోగించుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాల్సిన ప్రభుత్వం, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు చేస్తోందని ఆరోపించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీడియా సమావేశాల్లో చేస్తున్న వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని విమర్శించారు. ప్రజా సమస్యలను చర్చించాల్సిన సమయంలో వ్యక్తిగత, కుటుంబ వ్యవహారాలను ప్రస్తావించడం సమంజసం కాదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడైనా మీడియా సమావేశాల్లో చంద్రబాబు కుటుంబ వ్యవహారాలను ప్రస్తావించారా అని ప్రశ్నించారు. ఇతరుల కుటుంబ విషయాలపై వ్యాఖ్యలు చేసే ముందు తమ వైఖరిని సమీక్షించుకోవాలని సూచించారు.మంత్రి నారా లోకేష్ పాలనలో అహంకారం, నియంతృత్వ ధోరణి కనిపిస్తున్నాయని సతీష్ రెడ్డి ఆరోపించారు. తన కుమారుడి వ్యవహారాలకు చంద్రబాబు బాధ్యత వహించాలని వ్యాఖ్యానించారు.స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాత వాతావరణంలో జరిగేలా అధికారులు తమ విధులను నిజాయితీగా నిర్వహించాలని కోరారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగేందుకు



సహకరిస్తున్న, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచారం కొనసాగించారు. జడ్పీటీసీ అభ్యర్థి వెంకట శివమ్మను గెలిపించి పార్టీకి మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరారు.

పులివెందులలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఇంటింట ప్రచారం

-కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 29:



స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పులివెందులలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో వార్డులోని ప్రతి గడపకూ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ 'ఇంటింటి ప్రచారం' నిర్వహించారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి,రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ చేరేలా పారదర్శక పాలన అందిస్తున్నాం అని తెలియజేశారు.?పులివెందుల ప్రాంతం మరింత అభివృద్ధి పథంలో వయనించాలంటే స్థానిక ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక కూటమి ముఖ్య నాయకులు,కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పొగాకు రహిత యువతే లక్ష్యం







-60 రోజుల పాటు పొగాకు రహిత యువత ప్రచారం 4.0

వేంపల్లె అక్టోబర్ 29 (కదిలించే వార్త):

పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల యువత అనారోగ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని, జిల్లాను పొగాకు రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సుభాషిణి, డాక్టర్ పూర్వజ పిలుపునిచ్చారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు బుధవారం తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 'పొగాకు రహిత యువత ప్రచారం 4.0' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ అక్టోబర్ 28 నుంచి డిసెంబర్ 27వ తేదీ వరకు 60 రోజుల పాటు ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువతతో పాటు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.పొగాకు వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. యువత పొగాకు వినియోగాన్ని ప్రారంభించకుండా చైతన్యపరచడంతో పాటు, ఇప్పటికే ఆ అలవాటుకు బానిసైన వారిని దాని నుంచి బయటపడేలా ప్రోత్సహించడం ఈ ప్రచారం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పొగాకు నియంత్రణకు సంబంధించిన పోస్టర్లు, ప్రచార సామగ్రిని ప్రదర్శించారు. పొగాకు రహిత విద్యాసంస్థలు, గ్రామాల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పొగాకు వినియోగానికి దూరంగా ఉండాలని, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి. వెంకటరత్నం, సూపర్‌వైజర్లు అంకయ్య, తులసమ్మ, జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.వి. రవికుమార్, పాఠశాల సిబ్బంది, ఏఎన్ఎం లక్ష్మీదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తా

-జడ్పీటీసీ అభ్యర్థి బొంగాని భారతి యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం

-అజ్జగుట్ట రవితేజ రెడ్డిలి



పులివెందుల రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 29

పులివెందుల మండల పరిధిలోని ఈ.కొత్తపల్లె,మోటున్నతల వల్లె, కనంపల్లె గ్రామాల్లో పులివెందుల మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బొంగాని భారతి యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ. కొత్తపల్లె మాజీ సర్పంచ్ గంగాధర్ యాదవ్ సతీమణి, కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బొంగాని భారతి యాదవ్ కి మద్దతుగా నిర్వహించిన ఈ ప్రచారకార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి అజ్జగుట్ట రవితేజ రెడ్డి , పులివెందుల మండల టీడీపీ అధ్యక్షుడు మర్తల జగన్ మోహన్ రెడ్డి, ఈ. కొత్తపల్లె ఎంపీటీసీ పుష్పనాథ్ రెడ్డి , పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి ,యోగనంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న కూటమి అభ్యర్థి బొంగాని భారతి యాదవ్ కి ప్రజలు తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

ప్రతి శుక్రవారం 'డ్రైడే - డ్రైడే' పాటించి దోమల రహిత సమాజాన్ని నిర్మిద్దాం

-సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 29

దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, ఫైలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ ప్రతి వారం శుక్రవారం నాడు తప్పనిసరిగా 'డ్రై డే' పాటించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దోమ గుడ్డు దశ నుంచి పూర్తి స్థాయి దోమగా మారడానికి దాదాపు 7 నుండి 10 రోజుల సమయం పడుతుందన్నారు. అందుకే వారానికి ఒకరోజు (శుక్రవారం) ఇంటి లోపల, బయట నిల్వ ఉన్న నీటిని ఖాళీ చేసి ఆరబెట్టడం ద్వారా దోమల జీవిత చక్రాన్ని లార్వా దశలోనే అడ్డుకోవచ్చని తెలిపారు.

-ఫైడే - డ్రైడే పాటించడం వల్ల కలిగే ఉపయోగాలు:

దోమల ఉత్పత్తికి చెక్: నిల్వ ఉన్న నీటిలోనే దోమలు గుడ్లు పెడతాయి. నీటి పాత్రలను ఖాళీ చేసి, బాగా రుద్ది కడిగి ఆరబెట్టడం వల్ల దోమల గుడ్లు, లార్వాలు నశిస్తాయి. భయంకర వ్యాధుల నుండి రక్షణ: డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాప్తి చెందకుండా కాపాడుకోవచ్చు. హాస్పిటల్ ఖర్చులు ఆదా: సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండటం వల్ల అనవసర వైద్య ఖర్చులు తగ్గి కుటుంబ ఆరోగ్యం సురక్షితంగా ఉంటుంది. పరిసరాల పరిశుభ్రత: వారానికోసారి ఇల్లు, పరిసరాలను శుభ్రం చేసుకోవడం వల్ల పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుంది. సామూహిక ఆరోగ్యం: గ్రామంలో లేదా కాలనీలో ప్రతిఒక్కరూ తమ ఇళ్లలో డ్రైడే పాటించడం వల్ల దోమల సంఖ్య గణనీయంగా తగ్గి అందరికీ ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుంది.

-డై డే రోజున చేయాల్సిన పనులు:

కూలర్లు, డ్రమ్ములు: కూలర్లు, నీటి తొట్లు, డ్రమ్ములలోని పాత నీటిని పూర్తిగా పారబోసి, బాగా రుద్ది కడిగి పొడిగా ఆరబెట్టాలి. పాత్రలు ఉ కుండీలు: పూల కుండీల కింద ఉండే ప్లేట్లు, ప్లాస్టిక్ కప్పులు, పాత టైర్లు, కొబ్బరి బొండాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. వాటర్ ట్యాంకులు: ఇంటి పైన ఉండే ఓవర్ హెడ్ ట్యాంకులు, నీటి డ్రమ్ములపై మూతలు గట్టిగా ఉంచాలి. మురుగు నీటి నివారణ: ప్రవహించని మురికి నీటిపై లేదా నిల్వ ఉన్న నీటి గుంతలపై వాడిన ఇంజన్ ఆయిల్ లేదా కిరోసిన్ చల్లాలి. ఇది నీటిపై పొరలా ఏర్పడి లార్వాలకు ఆక్సిజన్ అందకుండా చేసి వాటిని చంపేస్తుంది. ప్రతి ఒక్కరూ "ప్రతి శుక్రవారం – డ్రై డే" ను ఒక బాధ్యతగా గుర్తుంచుకొని పాటించి, దోమల రహిత సమాజాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలని సిద్ధయ్య కోరారు.



భక్తిశ్రద్ధలతో శిరిడి సాయినాథునికి విశేష పూజలు

-ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 29



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాథునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

మన లక్ష్యం ప్రజా సంక్షేమం... మన సంకల్పం గ్రామాల అభివృద్ధి!

-జెడ్పీటీసీ అభ్యర్థి బొగ్గుల విజయలక్ష్మి విజయమే లక్ష్యంగా

ఇంటింటి ప్రచారం

వేముల కదిలించే వార్త అక్టోబర్ 29





వేముల మండల పరిధిలోని మీది పెండ్ల, భూమయ్యగారిపల్లి, రాచుకుంటపల్లి గ్రామాల్లో జెడ్పీటీసీ అభ్యర్థి బొగ్గుల విజయలక్ష్మి కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి , పేర్ల శేషారెడ్డి , గ్రామ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజలను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని హామీ కల్పిస్తూ,మన లక్ష్యం ప్రజా సంక్షేమం మన సంకల్పం గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి చెందుతుందని గ్రామ ప్రజలకు తెలియజేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారంలో అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ రవి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ముందు ఉంటా

-ఆదరించి రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేయండి

-ఇంటింట ప్రచారంలో హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 29



అభ్యర్థిస్తున్న హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా

నవంబర్ ఒకటో తారీకు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీతా కుమారి, 38వ వార్డు షేక్ కైరున్ కు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా, కాశీం వలి లు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఇంటింటికి వెళ్లి మీ అమూల్యమైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి, వేయించి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. బీటెక్ రవి నాయకత్వంలో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ముందుంటామన్నారు. వార్డులలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా అవార్డు కౌన్సిలర్లు ముందరండి వారి సమస్యలనుపరిష్కరింప చేస్తారన్నారు. ఒక్క అవకాశం కూటమి అభ్యర్థులకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.* విఎల్ ఓటు

కుప్పాలపల్లెలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

-జడ్పీటీసీ అభ్యర్థి వెంకట శివమ్మకు మద్దతుగా ఓటు వేయాలని కోరిన మాజీ జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి

వేంపల్లె అక్టోబర్ 29 (కదిలించే వార్త):



వైఎస్సార్ జిల్లా వేంపల్లె మండలం కుప్పాలపల్లె గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్ రెడ్డి పాల్గొని, జడ్పీటీసీ అభ్యర్థి వెంకట శివమ్మకు మద్దతుగా ప్రజలను కోరారు.ఈ సందర్భంగా రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జడ్పీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వెంకట శివమ్మను గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే ప్రజలు ఎన్నికల్లో తమ మద్దతును తెలియజేయాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారుం

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కూటమి ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులు విజయం కోసం మండల టిడిపి అధ్యక్షుడు గురుకుల కిషన్ చంద్





చిత్తూరు రూరల్ కదిలించే వార్త 29 అక్టోబర్

గంగాధరనెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ గారి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు గురుకుల కిషన్ చంద్ ఆధ్వర్యంలో ఈ రోజు మాంబేడు పంచాయితీ గెరిగదొన గ్రామంలో జడ్పిటిసి అభ్యర్థిని సువ్వాల జ్యోతి మునిరాజారెడ్డి మరియు ఎంపీటీసీ అభ్యర్థి మాధవి కరపత్రాలు ఇస్తూ ఇంటింటి ప్రచారంచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, మోహన్ యాదవ్, లంబోధరరెడ్డి, విశ్వనాథ్ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు అనిల్, యువ నాయకుడు సురేష్, బూత్ కన్వీనర్ సుజన్, యుగంధర్, భూపతి, భాను, మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో నీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు


-తిరుమలలో ప్రస్తుతం 150 రోజులకు సరిపడా నీటి నిల్వలు

-డ్యామ్‌లను పరిశీలించిన టీటీడీ చైర్మన్ శ్రీ బి.ఆర్. నాయుడు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి

తిరుమల, 2026 అక్టోబర్ 29::



తిరుమలలో భక్తుల నీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ పటిష్ట చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా టీటీడీ చైర్మన్ శ్రీ బి.ఆర్. నాయుడు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి గురువారం తిరుమలకు నీటిని సరఫరా చేసే డ్యామ్‌లు, నీటి నిల్వలను పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ శ్రీ బి.ఆర్. నాయుడు మీడియాతో మాట్లాడుతూ, తిరుమలకు నీటి సరఫరా అందించే డ్యామ్‌లను స్వయంగా పరిశీలించి నీటి నిల్వలపై సమీక్షించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు మార్చి, ఏప్రిల్ నెలల వరకు సరిపోతాయని వెల్లడించారు. ఒకవేళ వర్షాలు కురవని పరిస్థితి ఏర్పడితే చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అధికారులు సమర్పించే నివేదిక ఆధారంగా ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి తగిన నిర్ణయాలు తీసు



17వ వార్డులో టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి పోతలయ్యకు ప్రజల మద్దతు



-జగజ్జీవన్ రామ్ నగర్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

కదిలించే వార్త -- ధర్మవరం, అక్టోబర్ 29:

ధర్మవరం పట్టణంలోని 17వ వార్డులో టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి పోతలయ్య విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా జగజ్జీవన్ రామ్ నగర్‌లో ఇంటింటికీ వెళ్లి



వార్డు ప్రజలను కలుసుకుంటూ తనకు మద్దతు తెలిపి, కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పోతలయ్యకు పలువురు స్థానికులు మద్దతు



తెలిపినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. వార్డులో కొనసాగిన ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో శీన, సుబ్రహ్మణ్యం, టైలర్ కుల్లాయప్ప, బాబు, భాస్కర్, అంజి, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి రెండు రోజులపాటు మున్సిపల్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

-ఎన్నికల సిబ్బంది, దూర ప్రాంతాల ఓటర్ల కోసం ప్రత్యేక సౌకర్యం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 29

కడప జిల్లా పులివెందులలో మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు నేటి నుండి రెండు రోజులపాటు ఎన్నికల అధికారులు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. పులివెందుల పట్టణంలోని అహోబిలాపురం జెడ్పీహెచ్ హైస్కూల్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నికలు జరుగుతున్న 20 వార్డులకు సంబంధించి ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు ఈ ఏర్పాట్లు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పోలీసు భద్రత మధ్య నిర్వహిస్తున్నారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు. అభ్యర్థుల ఏజెంట్ల



సమక్షంలో బ్యాలెట్ బాక్సును సిద్ధం చేశారు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి వార్డుకు ఒక రిటర్నింగ్ అధికారి ఇద్దరు సహాయకులను నియమించారు.

సౌజన్యకు అడుగడుగునా ఆదరణ.. 16వ వార్డులో హోరెత్తిన ఎన్నికల ప్రచారం





కదిలించే వార్త -- ధర్మవరం, అక్టోబర్ 29:

ధర్మవరం పట్టణంలోని 16వ వార్డులో స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి శ్రీమతి సౌజన్య ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు. వార్డులోని వీధుల్లో ప్రచారం నిర్వహిస్తూ స్థానికులను, ఓటర్లను నేరుగా కలుసుకుని తనకు మద్దతు ఇవ్వాలని సౌజన్య కోరారు. ప్రచార సమయంలో స్థానిక ప్రజలతో మమేకమవుతూ వార్డులోని సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ, 16వ వార్డు ప్రజలు తనపై నమ్మకం ఉంచి, బీరువా గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల ఆదరణ, ఆశీస్సులతో వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.



తిరుపతి 23వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మన్నూరు అమృత లక్ష్మి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలి: తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 29 అక్టోబర్

రాబోయే తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరువతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతి పట్టణంలోని 23వ డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని, కూటమి శ్రేణులతో కలిసి ఓటర్లకు కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. తిరువతి నగర సర్వతోముఖాభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం ఎన్డీఏ కూటమితోనే సాధ్యమని పేర్కొన్నారు. మన తిరువతి – మన భవిష్యత్తు, మన డివిజన్ అభివృద్ధే నా ధ్యేయం" అనే నినాదంతో ముందుకు వెళ్తున్న కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. 23వ డివిజన్ నుండి ఎన్డీఏ కూటమి తరపున



తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మన్నూరు అమృత లక్ష్మి గారిని, మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ గారిని అఖండ మెజారిటీతో గెలిపించి, ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజల పాల్గొన్నారు.ం

జోరుగా ప్రచారం టిడిపి కార్పొరేటర్.45 విజయలక్ష్మి. ప్రచారం

తిరుపతి రూరల్ కదిలించే వార్త 29 అక్టోబర్

తిరువతి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 45వ వార్డు అభ్యర్థి విజయలక్ష్మి అశోక్ నగర్ మారుతీ నగర్ లో ప్రచారం వరుస సంఖ్య 2 మేయర్ సైకిల్ గుర్తుకే మన ఓటు వేయవలెను విజయలక్ష్మి కార్పొరేటర్ కి వరుస సంఖ్య రెండు ఓటేసి గెలిపించాలని ప్రార్థించారు ప్రచారంలో పాల్గొన్నారు 45 వ వార్డు ప్రతి ఇంటికి పోయి సైకిల్ గుర్తుకే ఓటు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు టిడిపి నాయకులు మన్యం శ్రీనివాసులు.యువరాజ్. ముని శంకర్. గోవిందు. సురేష్. మోహన్. రాము.భూషణం. వరలక్ష్మి. అనిత. అబ్జర్వేషన్ సూరి. లక్ష్మీనారాయణ కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు



సైకిల్ గుర్తు విజయమే లక్ష్యంగా 5వ డివిజన్‌లో తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి సుడిగాలి ప్రచారం

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 29 అక్టోబర్

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో 5వ డివిజన్‌లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తుడా చైర్మన్, తిరుమల తిరువతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.ంతఈ సందర్భంగా 5వ డివిజన్ ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి టి. స్వప్న గారు బ్రో ఎ. యశ్వంత్ రెడ్డి) మరియు ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ గారు లకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, నగర సమగ్ర అభివృద్ధికి ఎన్డీఏ అభ్యర్థుల



గెలుపు ఎంతో అవసరమని డా. డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి



నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు తమ పూర్తి మద్దతును తెలిపారు.

చిత్తూరు నగర కార్పొరేషన్ అభివృద్ధి కూటమి అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యం బహిరంగ సభలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు , ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ పిలుపు

చిత్తూరు కార్పొరేషన్ కదిలించే వార్త 29 అక్టోబర్

చిత్తూరు నగర కార్పొరేషన్ అభివృద్ధి కూటమి అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, కూటమి ముఖ్య నాయకులు పేర్కొన్నారు గురువారం చిత్తూరు నగర కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో, జిల్లా కేంద్రమైన చిత్తూరు నడిబొడ్డున ఉన్న గాంధీ విగ్రహం కూడలిలో కూటమి ఆధ్వర్యంలో భారీ ఎన్నికల ప్రచార బహిరంగ సభ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సభకు నగర ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ బహిరంగ సభలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, కూటమి బలపరిచిన మేయర్ అభ్యర్థి కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షణ్ముగ రెడ్డి, సునీల్ చౌదరి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. మనోహర్, మాజీ జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్, టీడీపి సీనియర్ నేతలు చంద్రప్రకాష్, సురేంద్ర కుమార్, కాజూరు బాలాజీ, కార్పొరేటర్ అభ్యర్థులు మరియు కూటమి ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మరియు ఇతర ముఖ్య నాయకులు మాట్లాడుతూ... జిల్లా కేంద్రమైన



చిత్తూరు నగర కార్పొరేషన్ సమగ్ర అభివృద్ధి కేవలం కూటమి బలపరిచిన మేయర్ అభ్యర్థి కటారి హేమలత గెలుపుతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. నగరంలో మౌలిక వసతుల కల్పన, సంక్షేమం, ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడమే కూటమి ధ్యేయమని వారు పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ వాస్తవాన్ని గమనించి, నగర భవిష్యత్తును, అభివృద్ధిని కాంక్షించి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక ఓటర్లను, ప్రజలను వారు ఈ సందర్భంగా అభ్యర్థించారు. రాబోయే ఎన్నికల్లో కూటమి విజయకేతనం ఎగరేయడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి కార్పొరేటర్ అభ్యర్థులు, నియోజకవర్గ నాయకులు, జనసేన, బీజేపీ, టీడీపీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు...

అభివృద్ధే మా అజెండా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి క్లీన్ స్వీప్ తథ్యం

-పండుగలా పోలింగ్.. ఎన్డీఏ అభివృద్ధి పాలనకు ప్రజల బ్రహ్మరథంయువత, మహిళలకు పెద్దపీట వేసిన ఎన్డీఏ కూటమి

-తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 29 అక్టోబర్

స్థానిక తిరుపతి ప్రెస్ క్లబ్ లో తిరుపతి పార్లమెంట్ కూటమి పార్టీల ఉమ్మడి నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మి జనసేన అధ్యక్షుడు వనుపులేటి హరిప్రసాద్ భాజపా తిరుపతి అధ్యక్షుడు సామాంచి శ్రీనివాస్ గారితో కలిసి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఎన్నికల్లో ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఒక పండుగ వాతావరణంలో ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకుంటూ సానుకూల సంకేతాలను ఇస్తున్నారని తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కూటమి పార్టీ ల ప్రెస్ మీట్ లో డాలర్స్ దివాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ:ది గత 2019--2024 మధ్య కాలంలో ఉన్న అరాచక పాలన తర్వాత, 2024 ఎన్నికల్లో ప్రజలు 96-97% స్ట్రైక్ రేట్‌తో ఎన్డీఏ కూటమిని గెలిపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువ నాయకుడు నారా లోకేష్ ప్రపంచవ్యాప్తంగా పర్యటించి రాష్ట్రానికి లక్షలాది కోట్ల పెట్టుబడులను తీసుకొస్తున్నారన్నారు. రాష్ట్రంలోని యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి కుటుంబాలకు దూరంగా ఉండాల్సిన అవసరం లేకుండా, సొంత రాష్ట్రంలోనే పనిచేసుకునేలా అనేక పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కేవలం విశాఖపట్నం, అమరావతి, తిరుపతి మాత్రమే కాకుండా ప్రతి జిల్లాను ఒక ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తున్నారు. శ్రీసిటీలో ఎల్‌జీ, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి సంస్థల ద్వారా లక్షలాది మందికి ఉపాధిని కల్పిస్తున్నారన్నారు.

చదువుకున్న యువత రాజకీయాల్లోకి వస్తే వ్యవస్థ బాగుంటుందనే నారా లోకేష్ పవన్ కళ్యాణ్ మరియు బీజేపీ పెద్దల ఆలోచన మేరకు ఎన్డీఏ కూటమి యువతకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిదన్నారు. తిరుపతి కార్పొరేషన్‌లోని 66 డివిజన్లలో సుమారు 70% సీట్లను యువతకే కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్ల పదవుల్లోనూ యువతకు అవకాశం కల్పించారని తెలిపారు. మహిళల చురుకుదనం, జ్ఞానాన్ని గుర్తించి వారికి అనుకున్న దానికంటే ఎక్కువ సీట్లు కేటాయించడం జరిగిందని,రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళలకు మరిన్ని



సీట్లు లభిస్తాయి అని అన్నారు. 70 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లె భూ వివాదాన్ని సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే పరిష్కరించామని,తుడాకు లభించిన సుమారు 566 ఎకరాల భూమి ద్వారా ఇబ్బంది పడుతున్న 2,000 మందికి పైగా లబ్ధిదారులకు న్యాయం చేశామని తెలిపారు. శెట్టిపల్లె వద్ద అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించబోతున్నారు. అక్కడే 90 ఎకరాల్లో కన్వెన్షన్ సెంటర్లు, స్టార్ హోటళ్లు, స్కూళ్లు, హాస్పిటల్స్‌తో కూడిన మెగా టౌన్‌షిప్ రాబోతోందన్నారు. గతంలో 3-4 కి.మీ పరిధిలో ఉన్న తిరుపతి నగరాన్ని 10 కి.మీ వరకు విస్తరించామని,తుడా తరపున రూ. 250 కోట్ల బడ్జెట్‌తో 22 కిలోమీటర్ల మేర మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేశారు. తిరుపతిని మల్టీ సిటీగా, కన్వెన్షన్, వెడ్డింగ్ మరియు స్పిరిచువల్ డెస్టినేషన్‌గా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కొరమేనుగుంటలో రూ. 1 కోటితో, సింగలగుంటలో డ్రైనేజీ పనులు చేపట్టి, శ్రీకాళహస్తి ఆలయ నాలుగు మాడ వీధుల్లో రూ. 7.5 కోట్లతో మరియు నాయుడుపేట మెయిన్ రోడ్డులో తుడా నిధులతో డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాలకు తిరుపతి మునిగిపోకుండా రూ. 110 కోట్లతో అవిలాల చెరువు పునరుద్ధరణ చేపట్టి, మొదటి విడతగా రూ. 30 కోట్లతో టెండర్లు పిలిచామని,'సిటీ ఆఫ్ లేక్స్'లో భాగంగా తిరుపతి అర్బన్, రూరల్ పరిధిలోని 24 చెరువులను అనుసంధానించి భూగర్భ జలాలు పెంచేందుకు జర్మనీకి చెందిన కెఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ ద్వారా తుడా చరిత్రలోనే తొలిసారిగా రూ. 750 కోట్లు తీసుకొస్తామన్నారు. చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో ప్రచారానికి వెళు

్తంటే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కూటమి చేసిన అభివృద్ధి చూసే ఓటు వేస్తామని మహిళలు, యువత, ఉద్యోగులు, రైతులు సంతోషంగా చెపుతున్నారని తెలిపారు. తిరుపతి మేయర్ అభ్యర్థి జె.బి. శ్రీనివాస్ గారిని, 66 వార్డుల కార్పొరేటర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, జడ్పీ ఛైర్మన్ ఎన్నికల్లో 100% సీట్లను, అలాగే త్వరలో రాబోయే సర్పంచ్ ఎన్నికల్లోనూ ప్రతి వంచాయతీలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశం మరియు కూటమి పార్టీలు వెనుకబడిన తరగతులను బీసీలను ప్రోత్సహించే పార్టీలని ఆమె పేర్కొన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా దాదాపు 115.65 లక్షల మందికి సహాయం అందించామని తెలిపారు. తిరుపతి జనసేన అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ: కూటమి ప్రభుత్వం అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించడానికి ముందుకు అడుగులు వేస్తోందని,పోలవరం ప్రాజెక్టు ద్వారా రాయలసీమతో సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నీరు అందించేలా చర్యలు తీసుకుంటోంది మరియు రైల్వే జోన్‌ను కూడా సాధించిందన్నారు. భాజపా తిరుపతి అధ్యక్షుడు సామాంచి శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుపతిని ఒక సుందరమైన, ప్రశాంతమైన నగరంగా తీర్చిదిద్దడం కోసం మరియు దేశవ్యాప్తంగా శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం కోసం సుస్థిరమైన పాలన, సంస్మరణలు, సంక్షేమం అవసరమని తెలిపారు.

తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్లను, ఓట్ల లెక్కింపునకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి





-స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతపై ప్రత్యేక నిఘా ఉంచాలి

-జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి కదిలించే వార్త 29 అక్టోబర్

తిరుపతిలో నగరపాలక సంస్థ స్థానిక ఎన్నికలు --2026 నిర్వహణలో భాగంగా ఓట్ల తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్లను ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను వకర్బుందీగా చేపట్టాలని, స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్ సెంటర్లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తిరుపతి ఎస్.వి. ఆర్ట్స్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లు, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణ లతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతర నిఘా ఉండేలా చూడాలని, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని, విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భద్రత, రిసెప్షన్ ఏర్పాట్లు, ఇతర సౌకర్యాల కల్పనలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి, ఎలక్షన్ డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తిరుపతి స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, ఎన్నికల సిబ్బంది, మున్సిపల్ కార్యాలయపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సుబ్బయంపేటలో కూటమి ప్రచారం

-జనసేన అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం

గండేపల్లి అక్టోబర్ 29 (కదిలించే వార్త):

గండేపల్లి మండలం ఉప్పలపాడు ఎంపీటీసీ అభ్యర్థిగా కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి మెడిబోయిన శివరామకృష్ణకు మద్దతుగా గురువారం సుబ్బయంపేట గ్రామంలో కూటమి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఓటర్లను కలిసి జనసేన గ్లాసు గుర్తుకు ఓటు వేసి శివరామకృష్ణకు మద్దతు ఇవ్వాలని కోరారు.అలాగే జడ్పీటీసీ అభ్యర్థికి కూడా గ్లాసు పై మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడిబోయిన శ్రీను, బొండా శ్రీను, దీపు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కూటమి అభ్యర్థులకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

-ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి - కొండారెడ్డి కూటమి తరపున పులివెందులలో ప్రచారం



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 29

పులివెందుల మున్సిపాలిటీ రాజారెడ్డి కాలనీ మరియు రాజీవ్ కాలనీ లో గురువారం 39వ వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వల్లెపు నాగార్జున సతీమణి డేరంగుల అనిత పులివెందుల చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీతా కుమారి రెడ్డిని గెలిపించమని ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రజలను కలిసి, కూటమి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల మధుసూదన్ రెడ్డి మహబూబ్ బాషా , నల్లగారి భాస్కర్ రెడ్డి పులివెందుల కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ అభ్యర్థి నాగేళ్ల సత్య ప్రభావతమ్మ విజయమే లక్ష్యంగా ఇంటింటి ప్రచారంలి



వేముల కదిలించే వార్త అక్టోబర్ 29:

వేముల మండల పరిధిలోని వి.కొత్తపల్లి, గొందిపల్లి, రంగోరివల్లి, పెండ్లూరు గ్రామాల్లో జెడ్పీటీసీ అభ్యర్థి నాగేళ్ల సత్య ప్రభావతికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఆగ్రామంలోని ప్రతి వీధిలో తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. మహిళలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్నారు. రాబోయే జెడ్పీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో జగనన్న ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పాలనను గుర్తు చేశారు. తనను గెలిపిస్తే వి.కొత్తపల్లి గ్రామ అభివృద్ధితో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఈ ప్రచారంలో ఆమె వెంట స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

అలిరెడ్డిపల్లెలో కూటమి నేతల ఇంటింటి ప్రచారం

-జడ్పీటీసీకి గ్లాస్ గుర్తు.. ఎంపీటీసీకి కమలం గుర్తుపై ఓటేయాలని ఓటర్లకు విజ్ఞప్తి

వేంపల్లె అక్టోబర్ 29 (కదిలించే వార్త):



వేంపల్లె మండలంలోని అలిరెడ్డిపల్లె గ్రామంలో కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జనసేన పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి బెస్త లక్ష్మీదేవి, బీజేపీ ఎంపీటీసీ అభ్యర్థి ముద్ది శివకృష్ణకు మద్దతుగా గ్రామంలోని ఓటర్లను కలిసి తమ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు.ఈ ప్రచారంలో మండల టీడీపీ పరిశీలకుడు అజ్జగుట్ల రఘునాథరెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ రామమునిరెడ్డి, జనసేన జడ్పీటీసీ అభ్యర్థి బెస్త లక్ష్మీదేవి, పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ హరీష్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు మహమ్మద్ నుష్మ, బీజేపీ ఎంపీటీసీ అభ్యర్థి ముద్ది శివకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ ఎన్నికల్లో గ్లాస్ గుర్తుకు, ఎంపీటీసీ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి తమ అభ్యర్థులకు మద్దతు తెలపాలని కూటమి నాయకులు ఓటర్లను కోరారు. గ్రామంలోని వలు ఇళ్లకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

భారత ప్రధాని పాల్గొననున్న డీజీపీలు, ఐజీపీల కాన్ఫరెన్స్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

-వసతి, భద్రత, మౌలిక సదుపాయాల కల్పన పనులను సకాలంలో పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ డా. ఎన్. వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 29 అక్టోబర్



తిరుపతిలో డిసెంబర్ మొదటి వారంలో తిరుపతిలో నిర్వహించనున్న డీజీపీలు, ఐజీపీల కాన్ఫరెన్స్‌కు హాజరు కానున్న. గౌ. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటనకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పకర్బుందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించి, వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ . . కాన్ఫరెన్స్‌కు హాజరయ్యే అధికారులు, అతిథుల వసతి కోసం ప్రభుత్వ, ప్రైవేట్ వసతి గృహాలు, హోటళ్లు, హోమ్‌స్టేల వివరాలను సేకరించి, రిజర్వేషన్ల ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అవసరమైన మరమ్మతులు, పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలుమ్ని గెస్ట్‌హౌస్‌లలో మిగిలి ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేసి, అన్ని వసతి ప్రదేశాలను వినియోగానికి సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. కాన్ఫరెన్స్ నిర్వహణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, రహదారుల నిర్వహణ, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయం, పారిశుధ్యం, తాగునీటి సరఫరా తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. తమకు కేటాయించిన బాధ్యతల మేరకు ముందస్తు కార్యాచరణ రూపొందించుకుని, క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించాలని తెలిపారు. ఏర్పాట్లలో ఏవైనా లోపాలు లేదా సమస్యలు గుర్తిస్తే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే, ఐసర్ (××ూజు=), ఐఐటీ (××ు), ఇండియన్ కులినరీ ఇన్‌స్టిట్యూట్ (×జ×)లకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించేందుకు సంయుక్త క్షేత్రస్థాయి వర్యటన నిర్వహించాలని నిర్ణయించారు. ఆయా సంస్థల అధికారులు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. కాన్ఫరెన్స్ నిర్వహణకు సంబంధించి ఏ అంశంలోనూ నిర్లక్ష్యానికి తావులేకుండా, అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నర్సింహులు, అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, శ్రీలత, రామకృష్ణ, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ శారదాదేవి, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి, స్పెషల్ డివ్యూటీ కలెక్టర్లు శివశంకర్ నాయక్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ చంద్రశేఖర్ రావు, ఆర్ అండ్ బి ఎస్ఈ రాజా నాయక్, పంచాయతీరాజ్ ఎస్ఈ మధుసూదన్, ఐబీ అధికారి శిరీష, సీఐఎస్ఎఫ్ అధికారి అనురాగ్ యాదవ్, విమానాశ్రయ డైరెక్టర్ భూమినాథన్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారులు, ఐసర్ జాయింట్ రిజిస్ట్రార్ కోప్లీ, ఐఐటీ రిజిస్ట్రార్ కృష్ణకుమార్, ఇండియన్ కులినరీ ఇన్‌స్టిట్యూట్ అధికారి తిరులోగ్, డీఎస్పీలు, వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కామసముద్రంలో ఎన్నికల ప్రచారం!



లింగాల కదిలించే వార్త అక్టోబర్ 29

లింగాల మండలం కామసముద్రం గ్రామంలో లింగాల మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి గారిని గెలిపించాలని కోరుతూ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి ,లి లిలింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, కూటమి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో ఎన్నికల ఆంక్షలు.. పోలీసుల నోటీసులు

-పోలింగ్ రోజు ఐదుగురికి మించి గుమిగూడరాదు.. సభలు, ర్యాలీలకు అనుమతి లేదు

వేంపల్లె అక్టోబర్ 29 (కదిలించే వార్త):



పులివెందుల మున్సివల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నవంబర్ 1న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)--2023లోని సెక్షన్ 163 కింద ఆంక్షలు అమలులో ఉంటాయని వేంపల్లె అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జారీ చేసిన నోటీసులో పేర్కొన్నారు.పోలింగ్ రోజున ఐదుగురికి మించి గుమిగూడరాదని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఇతర ప్రాంతాల వ్యక్తులు పోలింగ్ సమయంలో పులివెందుల పట్టణంలో ఉండరాదని హెచ్చరించారు.ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకు ఎవరూ పాల్పడరాదని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించేలా వ్యవహరించినా, విధించిన ఆంక్షలను ఉల్లంఘించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీసులో హెచ్చరించారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

పి. నాయకంపల్లిలో వైసీపీ ఎన్నికల ప్రచారం





గంపేపల్లి అక్టోబర్ 29 (కదిలించే వార్త):

పి.నాయకంపల్లి గ్రామంలో వైఎస్సార్సీపీ ఎంపీటీసీ అభ్యర్థి ఎలుబండి లోవకుమారి,వైసీపీ సీనియర్ నాయకుడు మల్లిరెడ్డి పాపారావుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మల్లిరెడ్డి పాపారావు స్వయంగా పాల్గొని, అభ్యర్థి ఎలుబండి లోవకుమారి తో కలిసి గ్రామ ప్రజలను కలుసుకుంటూ రాజకీయ ప్రచారాన్ని కొనసాగించారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, స్థానిక సమస్యలు, గ్రామ అభివృద్ధి అంశాలపై ప్రజలతో మాట్లాడారు.ఈ సందర్భంగా మలిరెడ్డి పాపారావు మాట్లాడుతూ రాజకీయమంటే కేవలం పదవుల కోసం పోటీ కాదు ప్రజల మధ్య నిలబడటం, ప్రజల గొంతుకగా మారడం, గ్రామ సమస్యలపై నిరంతరం స్పందించడం అని అన్నారు.గ్రామస్థాయి రాజకీయాల్లో ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి ప్రజలతో ఉన్న అనుబంధమే కీలకం అని ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయాలకు గౌరవం ఇస్తూ, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగడమే రాజకీయాల అసలైన స్ఫూర్తి అని తెలియజేశారు.ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో అభ్యర్థి ఎలుబండి లోవకుమారితో పాటు మల్లిరెడ్డి పాపారావు పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు.

తుఫాన్ ప్రభావిత పంట పొలాల పరిశీలించిన ఏవో నాగం సుధా మాధురి

-నీరు నిల్వ ఉన్న పొలాల్లో మురుగు కాలువల ద్వారా నీటిని బయటకు పంపించాలి



కిర్లంపూడి,అక్టోబర్ 29 (కదిలించే వార్త) :

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలోని రాజుపాలెం, వీరవరం, ముక్కోల్లు, గోనెడ, తామరాడ గ్రామాల్లో ఆర్నబ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలను గురువారం మండల వ్యవసాయ అధికారిణి నాగం సుధా మాధురి వరిశీలించారు. తుఫాన్ కారణంగా వంటలకు జరిగిన నష్టాన్ని వరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలోని వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం వివరాలను అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిస్తారని తెలిపారు. ముఖ్యంగా నీరు నిల్వ ఉన్న పొలాల్లో మురుగు కాలువల ద్వారా నీటిని బయటకు పంపించాలని రైతులకు సూచించారు. నీరు తగ్గిన తర్వాత ఎకరాకు హెక్సాకోనజోల్ 400 మి.లీ. లేదా ప్రోపికోనజోల్ 200 మి.లీ. పిచికారీ చేయడం ద్వారా మొక్కజొన్న తెగులును నివారించవచ్చని సూచించారు. వర్షాలు తగ్గిన తర్వాత ఎండ తీవ్రత పెరిగి బ్యాక్టీరియా ఎండు తెగులు లక్షణాలు కనిపిస్తే స్ట్రెప్టోమైసిన్ 1 మి.లీ.తో పాటు కాపర్ ఆధారిత కోసైడ్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. కోత దశలో ఉన్న పంట నీటిలో నిలిచిపోయినా లేదా నేలపై పడిపోయినా, కంకుల్లో మొలకలు కనిపిస్తే వాటిని తొలగించి ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.

జడ్పీటీసీ ఎన్నికల ప్రచార క్యాంపును ప్రారంభించిన సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

-ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఐ అభ్యర్థి పెద్దులపల్లి

ప్రభాకర్‌ను గెలిపించాలి -- గాలి చంద్ర విజ్ఞప్తి

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త అక్టోబర్ 29

బి. మఠం మండల జడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార క్యాంపును సీపీఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బి. మఠం మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ జడ్పీటీసీ అభ్యర్థి పెద్దులపల్లి ప్రభాకర్‌ను మండల ప్రజలు ఆదరించి, కంకి--కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలే ఎజెండాగా, ప్రజల పక్షాన నిలబడి పోరాడటమే సీపీఐ రాజకీయ లక్ష్యమని గాలి చంద్ర స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే నాయకులుగా కాకుండా, ప్రజల కష్టసుఖాల్లో నిరంతరం భాగస్వాములై, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ దిశగా పెద్దులపల్లి ప్రభాకర్ ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, బాధితులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. బి. మఠం మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, రైతుల సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాలు, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం వంటి అంశాలపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి జరగడంతో పాటు, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడే నాయకత్వం అవసరమని గాలి చంద్ర పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై పోరాట అనుభవం కలిగిన పెద్దులపల్లి ప్రభాకర్‌ను జడ్పీటీసీగా గెలిపిస్తే మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత బలంగా కృషి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ, పేదల సంక్షేమం, రైతాంగ సమస్యల పరిష్కారం, యువత భవిష్యత్తు కోసం సీపీఐ చేసే పోరాటాలకు ప్రజలు తమ మద్దతు తెలియజేయాలని కోరారు. ఎన్నికలు కేవలం పదవుల కోసం జరిగే ప్రక్రియ కాదని, ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకను ఎన్నుకునే అవకాశమని ఆయన అన్నారు. ప్రజల మధ్య ఉంటూ, ప్రజల సమస్యలపై స్పందించే అభ్యర్థిని గుర్తించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు గ్రామగ్రామాన ప్రచారాన్ని విస్తృతం చేసి, పార్టీ విధానాలను, అభ్యర్థి లక్ష్యాలను ప్రజలకు వివరించాలని గాలి చంద్ర పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, సమానత్వం, గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా సీపీఐ అభ్యర్థి పెద్దులపల్లి ప్రభాకర్‌ను గెలిపించాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం -- ప్రజా సేవే ధ్యేయం! బి. మఠం మండల జడ్పీటీసీ అభ్యర్థి పెద్దులపల్లి ప్రభాకర్‌ను కంకి--కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సీపీఐ ల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ బాలు జిల్లా సమితి సభ్యులు వడిగే వెంకటరమణ ఇమ్మానియేల్ పివి రమణ జేఎల్ నరసింహ విజయమ్మ పెంచలయ్య రవికుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు



జగ్గంపేటలో వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి రావుల గణేష్ రాజా విస్తృత ప్రచారం









జగ్గంపేట అక్టోబర్ 29 (కదిలించే వార్త)

జగ్గంపేటలో వైసీపీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. జగ్గంపేట వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి రావుల గణేష్ రాజా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శెట్టిబలిజపేటలో ఓటర్లను కలిసి తమకు మద్దతు ఇవ్వవలిసిందిగా కోరారు.గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రజలను కలుస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ప్రజలు తమ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలు , మద్దతు అందించాలని కోరారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం గళం విప్పుతానని తెలిపారు.అదేవిధంగా, జగ్గంపేట గ్రామంలోని ఐదు ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు కూడా తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి మద్దతు అందించాలని ప్రజలను కోరారు.

ముంపు ప్రాంతాల్లో శుభ్రత పనులు చేపట్టిన అధికారులు









జగ్గంపేట అక్టోబర్ 29 (కదిలించే వార్త):

గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు కాకినాడ జిల్లా జగ్గంపేటలోని పేకేటి వీరయ్యమ్మ వంట కాలువ పొంగిపొర్లి జగ్గంపేట లోని ఎస్సీ కాలనీకి పెద్ద ఎత్తున వరద నీరు చేరడంతో అధికారులు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా గురువారం ఉదయం జగ్గంపేట వంచాయతీ కార్యదర్శి జి శివ ఆధ్వర్యంలో సిబ్బందితో ఎస్సీ కాలనీలోని ముంపు గురైన ప్రాంతాలను క్లీనింగ్ చేసి, బ్లీచింగ్ జల్లించారు.నీటి ద్వారా కొట్టుకు వచ్చిన వ్యర్థాలను పంచాయతి ట్రాక్టర్లతో డంపింగ్ యార్డ్ కు తరలించారు..

జగ్గంపేటలో హోరెత్తుతున్న జీను మణిబాబు ప్రచారం

-జడ్పీ నిధులతో మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా

-జెడ్పీటీసీ అభ్యర్థి జీను మణిబాబు

జగ్గంపేట అక్టోబర్ 29 (కదిలించే వార్త):

జగ్గంపేట జెడ్పీటీసీ అభ్యర్థి జీను మణిబాబు ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. గ్రామాల్లో ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి బలపరిచిన అభ్యర్థిగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా జీను మణిబాబు మాట్లాడుతూ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలవల్లి రమేష్ లు తనను బలపరిచి జగ్గంపేట మండల జెడ్పీటీసీ అభ్యర్థిగా నిలబెట్టారని తెలిపారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే జిల్లా పరిషత్ నిధులతో జగ్గంపేట మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో ప్రతి గ్రామంలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తానని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో మండలాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, అందుకే సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



వీరవరం ముంపు ప్రాంతాలను పరిశీలించిన తోట నరసింహం

-తుఫాన్ బాధిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని

అధికారులకు సూచన

కిర్లంపూడి,అక్టోబర్ 29 (కదిలించే వార్త) :

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం, కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలోని ఎస్సీ పేట, కొత్తపేట ప్రాంతాల్లో ఆర్నబ్ తుఫాన్ కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలను జగ్గంపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ మంత్రి తోట నరసింహం గురువారం పరిశీలించారు. ముంపు ప్రాంతాల్లోని పరిస్థితులను పరిశీలించిన ఆయన, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట బాబ్జి, తోట వేణుగోపాలరావు, తోట వెంకట్రావులం, తోట వీరబాబు, వీరవరం-2 ఎంపీటీసీ అభ్యర్థి వాతాడ వీరభద్రరావు, వీరవరం-1 ఎంపీటీసీ అభ్యర్థి నూకతట్టు కమలమ్మతో పాటు వీరవరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మల్లేపల్లి ఎంపీటీసీ-1లో జోరుగా కూటమి ప్రచారం





-జనసేన అభ్యర్థి గంటా నాగ సాయి వరలక్ష్మికి మద్దతుగా విస్తృత ప్రచారం

గండేపల్లి అక్టోబర్ 29 (కదిలించే వార్త):

గండేపల్లి మండలం మల్లేపల్లి ఎంపీటీసీ-1 స్థానంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఈ స్థానానికి కూటమి నాయకులు బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి గంటా నాగ సాయి వరలక్ష్మి తరఫున కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.మల్లేపల్లి గ్రామంలోని వలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ అభ్యర్థి గంటా నాగ సాయి వరలక్ష్మి కూటమి నాయకులు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలు, మౌలిక వసతులు, అభివృద్ధి అంశాలపై ప్రజలతో చర్చిస్తూ, తనకు అవకాశం కల్పిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు వివరిస్తున్నారు.కూటమి నాయకులు మాట్లాడుతూ. గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు సాగాలంటే సమన్వయంతో పనిచేసే ప్రజాప్రతినిధులు అవసరమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.మల్లేపల్లి ఎంపీటీసీ-1 స్థానంలో జనసేన పార్టీ తరఫున పోటీ చేస్తున్న గంటా నాగ సాయి వరలక్ష్మికి గ్లాసు గుర్తు కేటాయించబడిందని అలాగే గండేపల్లి జడ్పీటీసీ అభ్యర్థి మంగిన గన్ని లక్ష్మికి గ్లాసు గుర్తు పై ఓటు వేయాలని కూటమి నాయకులు ఓటర్లకు వివరిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని ప్రతి ప్రాంతాన్ని సందర్శిస్తూ ఓటర్లను కలుసుకుంటూ తమ అభ్యర్థికి మద్దతు కోరుతున్నారు. ఈ ప్రచారంలో జనసేన ప్రోగ్రాం కమిటీ సభ్యులు రామకుర్తి నరసంహం, మాజీ సర్పంచ్ దొమ్మ శ్రీను, వెల్ది సుబ్రహ్మణ్యం, వెల్ది చిన్న,దిడ్డి చిన్న శ్రీను, చింతపల్లి వీరభద్రరావు, బత్తుల రమణ, తెలగరెడ్డి భద్రరావు, కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామంలో ఎన్నికల వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.

తుఫాన్ బీభత్సంలోనూ వెనకడుగు లేదు

-రెండు రోజుల చీకటిని తరిమిన విద్యుత్ యోధులు రామారావు, సాయి





గండేపల్లి, అక్టోబర్ 29 (కదిలించే వార్త)

తుఫాన్ ప్రభావంతో గండేపల్లి మండలంలోని జెడ్. రాగంపేట, నీలాద్రిరావుపేట గ్రామాల్లో విద్యుత్ వైర్లు తెగిపోవడంతో రెండు రోజుల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తుఫాన్ ధాటికి విద్యుత్ వైర్లపై చెట్లు విరిగిపడటంతో విద్యుత్ పునరుద్ధరణ పనులకు ఆటంకం ఏర్పడింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు విద్యుత్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు జేఎల్ఎం రామారావు, లైన్‌మెన్ సాయి గురువారం ఉదయం నుంచే రంగంలోకి దిగారు. విద్యుత్ వైర్లపై విరిగిపడిన చెట్లను జేసీబీ సాయంతో తొలగించి, అడ్డంకులను అధిగమిస్తూ మరమ్మతు పనులు చేపట్టారు. అనంతరం తెగిపోయిన విద్యుత్ వైర్లను సరిచేస్తూ, విద్యుత్ స్తంభాలపైకి ఎక్కి ప్రమాదకర పరిస్థితుల్లోనూ విధులు నిర్వహించారు. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న విద్యుత్ లైన్లను పునరుద్ధరించేందుకు రోజంతా శ్రమించారు. రెండు రోజులుగా చీకటిలో గడిపిన గ్రామాలకు తిరిగి విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో రామారావు, సాయి చూపిన అంకితభావం అభినందనీయం. ఒకవైపు తుఫాన్ ప్రభావం, మరోవైపు విద్యుత్ వైర్లపై విరిగిపడిన చెట్లు.. ఇలా ఎన్నో అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా జేసీబీ సాయంతో చెట్లను తొలగించి, విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేపట్టడం విశేషం. ప్రజలకు విద్యుత్ అంతరాయం తొలగించేందుకు క్షేత్రస్థాయిలో శ్రమించిన ఈ విద్యుత్ సిబ్బంది సేవలు స్థానికంగా ప్రశంసలు అందుకున్నాయి. విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలకు విద్యుత్ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి అంకితభావంతో పనిచేసిన రామారావు, సాయిని గ్రామస్థులు అభినందించారు.

గండేపల్లి లో టీడీపీకూటమి ఎన్నికల ప్రచారం

-గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి

-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గండేపల్లి, అక్టోబర్ 29 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం గండేవల్లిలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొని కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ తరఫున జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంగిన గన్నిలక్ష్మితో పాటు టీడీపీ తరఫున పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థులను ప్రజలు తమ అమూల్యమైన ఓటుతో గెలిపించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు ముందుకు సాగని తాళ్లూరు ఎత్తిపోతల





వథకానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.52 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామని తెలిపారు. అలాగే సామాజిక భద్రతా పింఛన్లను నెలకు రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచి అందిస్తున్నామని వివరించారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి 23 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చిన ప్రజలు, 2024 ఎన్నికల్లో తనకు 52 వేల ఓట్ల మెజారిటీ అందించారని గుర్తుచేస్తూ, తనపై నమ్మకం ఉంచిన ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. జగన్‌లా నినాదాలు చేయడం కంటే అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తామని వ్యాఖ్యానించారు. ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని జ్యోతుల నెహ్రూ కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బొర్రంపాలెంలో కూటమి ఎన్నికల ప్రచారం

-పాల్గొన్న జ్యోతుల నెహ్రూ, తుమ్మలపల్లి రమేష్



గండేపల్లి అక్టోబర్ 29 (కదిలించే వార్త):

గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కలిసి జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి మంగిన గన్నిలక్ష్మి, వైస్ ఎంపీపీ అభ్యర్థి కందుల చిట్టిబాబు, ఎంపీటీసీ అభ్యర్థుల తరఫున నాయకులు ప్రచారం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్థులను నేరుగా కలుస్తూ అభ్యర్థుల తరఫున ఓట్లు అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల ఆదరణను కోరుతూ కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించాలని కోరారు. బొర్రంపాలెంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు.

రాఘవేంద్రుడిని దర్శించుకున్న వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్

● ప్రత్యేక పూజలు.. ఆశీర్వదించిన పండితులు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 29 :

నగరంలోని ఒకటవ రోడ్డులో ఉన్న రాఘవేంద్ర స్వామి మఠం ఆలయంలో వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి ని.రమేష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తో పాటు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులు ఇషాక్, చంద్రమోహన్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి కలిసి రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి అనుగ్రహం కోరుకున్నారు. అనంతరం మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థిగా తనను, కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని భక్తులు, ఓటర్లను కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, నగరాభివృద్ధికి పార్టీ అంకితభావంతో పని చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ పూజారులు అభ్యర్థులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.




ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించండి

● బూత్ ఏజెంట్లను బైండోవర్ పేరుతో వేధించడం తగదు

● ఎస్పీని కలిసి వివరించిన వైసీపీ, సీపీఐ నేతలు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 29 :

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్పీ జగదీష్‌ను కలిసి, ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య వద్ధతిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైసీపీ మేయర్ అభ్యర్థి ని.రమేష్ గౌడ్, సీపీఐ జాయింట్ సెక్రటరీ రాజారెడ్డి తెలిపారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, వైసీపీ నగర మేయర్ అభ్యర్థి రమేష్, సీపీఐ జాయింట్ సెక్రటరీ రాజారెడ్డితో కలిసి పార్టీ నాయకులు ఎస్పీని కలిశారు. గత పది రోజులుగా, ప్రత్యేకంగా ఓటింగ్ ముందు రోజుల్లో నగరంలో నెలకొన్న పరిస్థితులపై వారు ఎస్పీకి వివరించారు. వైసీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలపై పోలీసులు బైండోవర్లు విధిస్తున్నారని, ప్రముఖ నాయకులు, ఏజెంట్లు, అభ్యర్థులను కూడా లక్ష్యంగా చేస్తున్నారని ఆరోపించారు. కొందరికి ఫోన్ కాల్స్ ద్వారా బెదిరింపులు జరుగుతున్నాయని, ఇలాంటి చర్యలు ఎన్నికల ప్రక్రియపై ప్రభావం చూపుతాయని వాదించారు. అలాగే చుట్టుపక్కల గ్రామాల నుంచి కొందరిని నగరానికి తీసుకువచ్చి బూత్ క్యాప్చరింగ్ చేయాలని కుట్ర జరుగుతోందని, ఇలాంటి చర్యలపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియ ఇప్పటివరకు సాధారణంగా జరిగిందని, అనంతపురం ప్రజలు ప్రజాస్వామ్య విలువలను పాటిస్తున్నారని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి తప్పు చేయకపోతే బైండోవర్లు ఏమీ పనికి రావని, ఎవరూ భయపడకూడదని అనంత వెంకట్రామిరెడ్డి తెలియజేశారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, వైసీపీ తరపున ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించేందుకు సంసిద్ధమని వారు తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడం పోలీసు, జిల్లా అధికారుల బాధ్యత అని వైసీపీ నాయకులు అన్నారు. బెదిరింపులు, ఏకపక్ష చర్యలను నివారించి, అన్ని పార్టీలకూ సమాన అవకాశం కల్పించాలని ఎస్పీని కోరారు.



వాటర్ సప్లయ్ స్కీమ్ కార్మికులకు శుభవార్త

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబర్ 29:--

శ్రీ సత్యసాయి వాటర్ సప్లయ్ స్కీమ్ (గ్రూఎస్ఎస్)లో పనిచేస్తున్న కార్మికులకు గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిల చెల్లింపునకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18 కోట్ల నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే శ్రీ సత్యకుమార్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి కార్మికుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో నిధుల మంజూరుకు మార్గం సుగమమైంది. నెలల తరబడి జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులకు ఈ నిర్ణయం ఊరటనివ్వనుంది.

-కార్మికుల సమస్యపై మంత్రి సత్యకుమార్ చొరవ...

శ్రీ సత్యసాయి వాటర్ సప్లయ్ స్కీమ్‌లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు అందక ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గుర్తించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, ఈ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. కార్మికులకు రావాల్సిన వేతన బకాయిల చెల్లింపుపై రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి, నిధుల మంజూరుకు కృషి చేశారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడంలో వాటర్ సప్లయ్ స్కీమ్ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారు. విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న కార్మికులకు గత కొన్ని నెలలుగా వేతనాలు అందకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కార్మికులకు రావాల్సిన బకాయిల చెల్లింపునకు అవసరమైన నిధులు మంజూరయ్యేలా మంత్రి సత్యకుమార్ యాదవ్ చర్యలు చేపట్టారు.



ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో దోపిడీ పాలన?

-ప్రజలు ముందుచూపుతో ఆలోచించి ఓటు వేయండి

-వైఎస్ఆర్సీపీని గెలిపిస్తే ప్రజలకు తోడుగా ఉంటాం

-అనంతపురం నగర అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

-వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

-మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో కలిసి 61, 62, 60, 58 డివిజన్లలో ప్రచారం

-ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 29 :







జిల్లా కేంద్రమైన అనంతపురం నగరంలో రెండున్నరేళ్లుగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో దోపిడీ పాలన సాగుతోందని వైఎన్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎన్ఆర్సీపీని గెలిపిస్తే ప్రజలకు జవాబుదారీగా తోడుగా ఉంటామని స్పష్టం చేశారు. గురువారం వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో కలిసి నగరంలోని 61, 62, 60, 58 డివిజన్లలో వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులు వాసంతి, బిందుప్రియ, సుజాత, భవాని తరపున ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అనంతపురం ప్రజలు విజ్ఞతతో ముందుచూపుతో ఆలోచించి మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో పాటు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 2019 నుంచి 2024 వరకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పరిపాలన ఎలా సాగిందో గుర్తు చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు నగరాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లామన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వచ్చాక అనంతపురంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనుచరులు దోపిడీ చేస్తున్న వైనాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ప్రజలంతా కలిసికట్టుగా నగరాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైఎన్ఆర్సీపీని గెలిపిస్తే దుర్మార్గుల నుంచి, దౌర్జన్యకారుల నుంచి ప్రజలను రక్షిస్తామన్నారు. కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బీజేపీ ప్రకటించిన మేనిఫెస్టోతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపుతున్నారని ఎద్దేవా చేశారు. తమను గెలిపిస్తే నగర ప్రజలకు మౌలిక సదుపాయాలను మరింత చేరువ చేస్తామని అనంత భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక హామీల అమలులో వైఫల్యం చెందిందన్నారు. నగరంలో ఒక్క కొత్త పింఛన్ ఇవ్వకపోగా 1300 పింఛన్లను తొలగించినట్లు చెప్పారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, 50 ఏళ్లకే పింఛన్ అనేవి మోసపూరిత హామీలుగానే నిలిచిపోయాయని విమర్శించారు. బీసీ కులానికి చెందిన విద్యావంతుడైన రమేష్‌గౌడ్‌ను మేయర్ అభ్యర్థిగా నిలబెట్టామని, ఆయనతో పాటు అన్ని డివిజన్లలో వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అనంతపురం నగరం అభివృద్ధికి సహకరించాలని కోరారు.

















ఫ్యాన్ గుర్తు'కు ఓటు వేయండి....













-వైసీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 29:

అనంతపురం కార్పొరేషన్ పరిధిలోని 62వ డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైసీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్, కార్పొరేటర్ అభ్యర్థి బిందు ప్రియా వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తోనే అనంతపురం అభివృద్ధి సాధ్యం....















-ఎన్నికల ప్రచారంలో అనంత, మేయర్ అభ్యర్థి సి.రమేష్.

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 29 :

15, 8, 7, 16వ డివిజన్ లలో మేయర్ అభ్యర్థి సి.రమేష్, కార్పొరేటర్ అభ్యర్థులు బండి భార్గవి, కృష్ణవేణి, ఉదయ్ కుమార్, కొనమ్మ లతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి. ప్రజలతో మమేకమవుతూ ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరిన అనంత వెంకటరామిరెడ్డి. ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్ల పాలనను, ఈ రెండున్నరేళ్ల పాలనను వివరించిన నాయకులు చంద్రబాబు ఇచ్చిన హామీలు..అమలు చేయని వైనాన్ని, నిత్యావసర సరుకుల ధర పెరుగుదలను గుర్తు చేసిన నాయకులు. అనంతపురం అభివృద్ధి వైయస్సార్ సీపీ తోనే సాధ్యం అంటూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే అనంతపురం నగరాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్న 10వ డివుజన్ లో సీపీఐ కార్పొరేటర్ అభ్యర్థి సి.మీనా కి కంకి కొడవలి గుర్తుకి ఒక ఓటు, మేయర్ అభ్యర్థి సి.రమేశ్ ఫ్యాన్ గుర్తుకు ఒక ఓటు గెలిపించాలంటూ సీపీఐ నాయకులతో కలిసి ప్రచారం అనంత పాల్గొన్నారు.

పుట్టపర్తిలో రేపు కూటమి ఎన్నికల సమరభేరి!









- విద్యాగిరి ఆర్చ్ నుంచి చిత్రావతి బ్రిడ్జి వరకు భారీ ర్యాలీ, పాదయాత్ర

-ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, అహుడా చైర్మన్ టి.సి. వరుణ్ పాల్గొననున్న ప్రచార కార్యక్రమం

పుట్టపర్తి, కదిలించే వార్త, అక్టోబర్ 29:

పుట్టపర్తి మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో రాజకీయ సందడి నెలకొననుంది. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం (అక్టోబర్ 30) పుట్టపర్తి పట్టణంలో భారీ ఎన్నికల ర్యాలీ, పాదయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, అహుడా చైర్మన్ టి.సి. వరుణ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఉదయం 10 గంటలకు విద్యాగిరి ఆర్చ్ వద్ద ర్యాలీ ప్రారంభమై, అక్కడి నుంచి చిత్రావతి బ్రిడ్జి వరకు భారీ ర్యాలీ, పాదయాత్ర కొనసాగనుంది.

-కూటమి ఐక్యతను చాటడమే లక్ష్యం

పుట్టపర్తి పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనలో కూటమి ప్రభుత్వ కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు కూడగట్టడమే లక్ష్యంగా ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పట్టణంలోని ప్రజలను నేరుగా కలుసుకుంటూ కూటమి అభ్యర్థుల విజయానికి మద్దతు కోరేందుకు నాయకులు సిద్ధమవుతున్నారు.

-ప్రతి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపు

పుట్టపర్తి నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం విజ్ఞప్తి చేసింది. నియోజకవర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో తరలివచ్చి కూటమి ఐక్యతను, బలాన్ని చాటాలని పిలుపునిచ్చింది. శుక్రవారం ఉదయం 10 గంటలకు విద్యాగిరి ఆర్చ్ వద్దకు చేరుకుని, సమయపాలన పాటిస్తూ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించింది. ఎన్నికల ప్రచారంలో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పేర్కొంది. కూటమి గెలుపే లక్ష్యంగా ముందడుగు

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించనున్న ఈ భారీ ర్యాలీ, పాదయాత్ర ద్వారా కూటమి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని మరింత వేగవంతం చేయాలని నాయకత్వం భావిస్తోంది. “కూటమి జెండా రెపరెపలాడాలి.. పుట్టపర్తి అభివృద్ధి ముందుకు సాగాలి” అనే నినాదంతో నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు

సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నాం..ఎమ్మెల్యే అమిలినేని..















-వైనేపీ ప్రభుత్వంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారు.

-నాడు అమ్మవడి అని ఒకరికే ఇచ్చారు..కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం ఎంతమంది విద్యార్థులు ఉన్నా ఇస్తున్నాం..

-జగన్ గురుముద్ద అన్నారు నేడు కూటమి ప్రభుత్వంలో డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన భోజనం అందిస్తున్నాం

కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 29 :

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్ళుగా చూసుకుంటూ పాలన సాగిస్తున్నామని,అంతేకాకుండా గతంలో వైనేపీ ప్రభుత్వంలో విద్యార్థులకు జగనన్న గోరుముద్ద, జగనన్న కోడిగుడ్డు, జగనన్న గరిట, అంటూ నానా రకాలుగా ఇబ్బందులు పెట్టి నాణ్యత లేని భోజనాన్ని విద్యార్థులకు ఇచ్చారని నేడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో మంది ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనాన్ని సన్నబియ్యంతో అందిస్తూ విద్యకు పెద్దపీట వేయడమే కాకుండా విద్యార్థులు ఎక్కడా కూడా స్కూలుకు దూరం కాకుండా వారిని పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. నేడు స్థానిక ఎన్నికల నేపత్యంలో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో కూటమి మున్సివల్ చైర్మన్ అభ్యర్థి బుట్టా లక్ష్మీ తిమ్మరాజు, కౌన్సిలర్ అభ్యర్థులు శైలజ, వెంకటలక్ష్మి గార్ల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు పాల్గొని గ్రామంలోని ఓటర్లను కలసి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ వైనేపీ పాలనలో పాలన గాడి తప్పడమే కాకుండా కనీసం విద్యార్థులకు కూడా ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని చివరికి పిల్లలు తినే భోజనం పేరు కూడా జగనన్న గోరుముద్ద, జగనన్న గుడ్డు, జగనన్న గరిట, జగనన్న చిక్కి అంటూ నాసిరకమైన భోజనాన్ని అందించడంతోపాటు పిల్లలను విద్యకు దూరం చేశారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రతిష్టాత్మకంగా విద్యకు ప్రాధాన్యత ఇస్తూ వారి భవిష్యత్తును తీర్చేదిద్దే విధంగా ముందుకు సాగుతున్నారని,మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని తద్వారా మున్సిపాలిటీలో మరింత మెరుగైన సేవలు అందించేందుకు వీలు కలుగుతుందని ఓటర్లను అభ్యర్థించారు.



ధర్మవరం అభివృద్ధిని అడ్డుకోవాలనుకునే వైసీపీకి ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వరు

-ఐదేళ్ల అరాచక పాలనకు, రెండున్నరేళ్ల అభివృద్ధి పాలనకు మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవి

-ధర్మవరం అభివృద్ధి కొనసాగాలంటే ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి: మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి

-గతాన్ని కాదు.. ధర్మవరం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఓటేయండి.. --మంత్రి సత్యకుమార్ యాదవ్

-ధర్మవరం భవిష్యత్తు కోసం ఎన్డీఏకు పట్టం కట్టండి.. అభివృద్ధికి బాటలు వేయండి... మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు

-48 వార్డుల్లో ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి.. ధర్మవరాన్ని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దుకుందాం.... మంత్రి సత్యకుమార్ యాదవ్

-ఐదేళ్లలో ఏం చేశారు.. రాబోయే రోజుల్లో ఏం చేస్తారో చెప్పే ధైర్యముందా? వైసీపీకి మంత్రి సత్యకుమార్ సవాల్

-నామినేషన్లప్పుడు కనిపించని నేతలు.. ఇప్పుడు చొక్కాలు మడతపెడతామంటూ హడావిడి?

-రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన గత పాలన.. ఇప్పుడు అభివృద్ధిపై మాట్లాడే అర్హత ఎక్కడిది?

-ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తుంచుకోండి.. అబద్ధపు కథనాలతో మళ్లీ నమ్మించలేరు....

-ఎన్నికల వేళ రెచ్చగొట్టే మాటలు కాదు.. ప్రజలకు చేసిన పనుల లెక్కలు చెప్పండి... జగన్‌కు మంత్రి సవాల్

-ధర్మవరం ప్రజలకు గత ఐదేళ్ల అనుభవాలు తెలుసు.. మాటలతో మభ్యపెట్టలేరు... కేతిరెడ్డిపై మంత్రి

-ఐదేళ్లలో ధర్మవరానికి ఏం చేశారు? ఇప్పుడు ఏం చేస్తారో చెప్పండి... మాజీ ఎమ్మెల్యేకు మంత్రి ప్రశ్న

-ప్రజలకు సమాధానం చెప్పాల్సింది పోయి రాజకీయ డ్రామాలా? కేతిరెడ్డి తీరుపై మంత్రి సత్యకుమార్ విమర్శలు

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబర్ 29:--

ధర్మవరం మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు మరింత వేగంగా కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ తరఫున మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 11 మంది అభ్యర్థులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వైఎస్సార్‌సీపీ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, ధర్మవరం భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఓటర్లు విజ్ఞతతో నిర్ణయం తీసుకోవాలని కోరారు.

-అభివృద్ధిని కొనసాగించాలంటే ఎన్డీఏ అభ్యర్థులే గెలవాలి...

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లలోనే గణనీయమైన మార్పు తీసుకొచ్చిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. అప్పుల భారంతో పాటు, అనేక వ్యవస్థలు దెబ్బతిన్న పరిస్థితుల్లో రాష్ట్ర పాలనా బాధ్యతలు చేపట్టినప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నామని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమంపై ప్రజల్లో సానుకూల వాతావరణం ఉందని, ఇదే అభివృద్ధి ధర్మవరంలోనూ మరింత వేగంగా కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అందుకే మున్సిపల్ ఎన్నికలు కేవలం కౌన్సిలర్లను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావని, ధర్మవరం భవిష్యత్తు అభివృద్ధికి దిశానిర్దేశం చేసే ఎన్నికలని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో దాడులు, దౌర్జన్యాలు, అవినీతి, కబ్జాల ఆరోపణలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ఇప్పుడు అదే పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారాలు, తప్పుడు కథనాలు, బెదిరింపుల ద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఏం చేశారో ప్రజలకు వివరించలేని వారు, భవిష్యత్తులో ఏం చేస్తారో చెప్పకుండా కేవలం విమర్శలకే పరిమితమవుతున్నారని మండిపడ్డారు.

"గతంలో ఐదేళ్లు ఏం చేశారో చెప్పండి.. భవిష్యత్తులో ఏం చేయబోతున్నారో చెప్పండి. అభివృద్ధిపై ఏ ప్రశ్న అడిగినా సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే చిత్తశుద్ధి, నిబద్ధత మా ప్రభుత్వానికి ఉన్నాయి" అని మంత్రి స్పష్టం చేశారు.

-కేంద్రం నుంచి భారీగా నిధులు వచ్చే అవకాశం.. కూటమి గెలుపుతోనే పట్టణానికి ప్రయోజనం...

ప్రస్తుతం రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నందున ధర్మవరం మున్సిపాలిటీకి అధిక మొత్తంలో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులను వేగవంతం చేసే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. పట్టణ స్థానిక సంస్థలకు ఆర్థిక సంఘాల ద్వారా వచ్చే నిధులను మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, పట్టణ సుందరీకరణ, రహదారులు, ఫ్లైఓవర్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. 16వ ఆర్థిక సంఘం కింద 2026--2031 కాలానికి పట్టణ ప్రాంతాల అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ఈ నిధులను సమర్థంగా వినియోగించుకుని ధర్మవరానికి మరిన్ని ప్రాజెక్టులు తీసుకురావాలంటే స్థానికంగా కూడా అభివృద్ధికి సహకరించే ప్రజాప్రతినిధులు ఎన్నిక కావాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని పట్టణానికి నిధులు, ప్రాజెక్టులు తీసుకురావడంలో తాను ప్రత్యేకంగా కృషి చేయగల అవకాశముందని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్న తన బాధ్యతను ఉపయోగించుకుని ధర్మవరం అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

–చేనేత రంగానికి కొత్త దిశ.. మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌తో 17 వేల మందికి ఉపాధి అవకాశం...

ధర్మవరం చేనేత కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 17 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉందన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించడం, కొత్త డిజైన్లను పరిచయం చేయడం, ధర్మవరం పట్టుచీరలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యాలని చెప్పారు. ధర్మవరం సిల్క్‌కు ప్రపంచవ్యాప్త బ్రాండ్ గుర్తింపు తీసుకురావడంతో పాటు చేనేత కార్మికుల ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌కు అదనంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వీవర్స్ సర్వీస్ సెంటర్‌ను కూడా తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. చేనేత రంగానికి మరింత ప్రోత్సాహం అందించి, కార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.



-రూ.70 కోట్లతో ఆయుర్వేద మెడికల్ కాలేజీ..

ఆరోగ్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం...

ధర్మవరానికి మెడికల్ కాలేజీ తీసుకువస్తామని ఇచ్చిన మాట ప్రకారం సుమారు రూ.70 కోట్లతో ఆయుర్వేద మెడికల్ కాలేజీని తీసుకువచ్చామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గతంలో డయాలసిస్ చికిత్స కోసం రోగులు అనంతపురం, హిందూపురం వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఆ ఇబ్బందులను తగ్గించేందుకు ధర్మవరంలోనే పది పడకల డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. ఏరియా ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.3 కోట్లకు పైగా సమకూర్చి ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.

అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సుమారు రూ.12 కోట్ల ఆర్థిక సహాయం అందించామని పేర్కొన్నారు. సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో మోకాళ్ల శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా చికిత్స అందించడంతో పాటు, శంకర నేత్రాలయం సహకారంతో సుమారు రూ.2.5 కోట్ల విలువైన కంటి వైద్య సేవలు, కేటరాక్ట్ తదితర శస్త్రచికిత్సలను అందించేందుకు కృషి చేశామని తెలిపారు.

-ధర్మవరం తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం.. రూ.109 కోట్ల సమగ్ర ప్రణాళిక...

ధర్మవరం ప్రజలను దశాబ్దాలుగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని మంత్రి తెలిపారు. విద్యుత్ లోడ్ సమస్య కారణంగా నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో, సమస్యను సమగ్రంగా పరిష్కరించేందుకు సుమారు రూ.109 కోట్లతో డీపీఆర్ రూపొందించి ప్రభుత్వానికి సమర్పించామని చెప్పారు.

ముఖ్యమంత్రి ఆమోదంతో తొలి విడతగా రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయని, తదుపరి పనులకు టెండర్ల ప్రక్రియను చేపట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. దశలవారీగా పూర్తి నిధులు సమకూర్చుకుని విద్యుత్ లోడ్ సమస్యను పరిష్కరించడం ద్వారా తాగునీటి సరఫరాకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

ప్రస్తుతం తాగునీటి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించడమే కాకుండా, భవిష్యత్తులో మళ్లీ ఇబ్బందులు తలెత్తకుండా దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు.

-కదిరిగేట్ ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్ సమస్యకు చెక్...

2019లోనే మంజూరైన కదిరిగేట్ ఫ్లైఓవర్ పనులు గత ఐదేళ్లలో ఆశించిన వేగంతో ముందుకు సాగలేదని మంత్రి విమర్శించారు. వివిధ కారణాలతో పనులు నిలిచిపోవడం, కోర్టు కేసులు రావడం వల్ల ప్రజలు దీర్ఘకాలంగా ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫ్లైఓవర్‌కు సంబంధించి నిలిచిపోయిన పనులను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఫ్లైఓవర్ పనులకు అడ్డంకిగా మారిన పైప్‌లైన్ మార్పిడి కోసం సుమారు రూ.1.46 కోట్లతో టెండర్లు పిలిచి పనులు చేపట్టామని వివరించారు. పనులు నిలిచిపోయిన నేపథ్యంలో కాంట్రాక్టర్‌తో చర్చించి తిరిగి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఫ్లైఓవర్ కారణంగా ఇళ్లు దెబ్బతిన్నవారు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో గతంలో సుమారు రూ.20 కోట్లుగా ఉన్న పరిహారాన్ని రూ.32.30 కోట్లకు పెంచేలా కృషి చేశామని చెప్పారు. పరిహారానికి సంబంధించిన సమస్యలు, కోర్టు కేసుల పరిష్కారంతో పనులు ముందుకు సాగేందుకు మార్గం సుగమమైందన్నారు.

"ధర్మవరం ప్రజలు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న కదిరిగేట్ ఫ్లైఓవర్‌ను పూర్తి చేసి, ట్రాఫిక్ సమస్యలకు ముగింపు పలికేలా కృషి చేస్తాను. అభివృద్ధి పనులు మధ్యలో ఆగిపోకుండా పూర్తి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి హామీ ఇచ్చారు.

-హామ్, అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అమృత్ కింద రూ.232 కోట్ల అభివృద్ధి పనులు...

ధర్మవరం పట్టణ అభివృద్ధికి హామ్, అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అమృత్ పథకాల కింద మొత్తం సుమారు రూ.232 కోట్ల విలువైన పనులను ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి తెలిపారు. వీటిలో అమృత్ పథకం కింద సుమారు రూ.77 కోట్ల పనులు ఉన్నాయని చెప్పారు. హామ్ కింద సుమారు రూ.43 కోట్లతో రహదారులు, ఇతర పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని వివరించారు.

విస్తరించిన పట్టణ ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడం, కాలువలు సరిగా లేకపోవడం, మురుగునీటి సమస్యలు వంటి ఇబ్బందులను పరిష్కరించేందుకు నిధులు సమకూర్చామని తెలిపారు. సంబంధిత పనులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని, టెండర్లు పూర్తయిన వెంటనే పనులను వేగవంతం చేసి పరిశుభ్రమైన, సుందరమైన ధర్మవరాన్ని నిర్మించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని, ఆ కార్యక్రమాల ద్వారా ధర్మవరానికి కూడా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

-12,769 ఇళ్ల నిర్మాణం లక్ష్యం.. పేదలకు గృహ వసతి కల్పన...

పేదలకు గృహ వసతి కల్పనలో భాగంగా ధర్మవరంలో అర్హులైన లబ్ధిదారులకు మొత్తం 12,769 ఇళ్లను పూర్తి చేసి అందించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే సుమారు 1,100 ఇళ్లకు సంబంధించి పట్టాలు అందించినట్లు వివరించారు. మిగిలిన ఇళ్లకు సంబంధించిన పనులను కూడా పూర్తి చేసి అర్హులైన పేదలకు ప్రయోజనం చేకూర్చుతామని చెప్పారు. గతంలో గృహ నిర్మాణ పథకాల అమలులో జరిగిన లోపాలు, జగనన్న కాలనీల పేరుతో ప్రజలకు కలిగిన ఇబ్బందులపై విమర్శలు చేశారు. అయితే గతాన్ని తవ్వుకుంటూ ఉండిపోకుండా, ప్రస్తుతం నిలిచిపోయిన పనులను ముందుకు తీసుకెళ్లి పేదలకు ఇళ్లను అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

-దేవాలయాల అభివృద్ధికి నిధులు.. ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణ...

ధర్మవరం ఆధ్యాత్మిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ దేవాలయాల అభివృద్ధికి కూడా నిధులు తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి సుమారు రూ.కోటి, పాండురంగ స్వామి ఆలయానికి సుమారు రూ.1.25 కోట్ల నిధులు సమకూర్చినట్లు చెప్పారు. ఈ నిధులతో ఆలయాల పునరుద్ధరణ పనులను చేపట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. దేవాలయాలకు సంబంధించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడటంతో పాటు, వాటి ద్వారా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను కూడా చేపట్టాలని భావిస్తున్నామని తెలిపారు.

-సంస్కృతి సేవా సమితి ద్వారా యువతకు ఉచిత శిక్షణ...

ధర్మవరం యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. సివిల్స్, ఐఏఎస్, బ్యాంకింగ్ పరీక్షలతో పాటు ఆర్మీ, పోలీసు, ఇతర రక్షణ విభాగాల ఉద్యోగాలకు సిద్ధమయ్యే యువతకు శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఆర్మీ, పోలీసు ఉద్యోగాల కోసం ఏడాదికి సుమారు 100 మంది యువతకు ఉచిత శిక్షణతో పాటు వసతి సౌకర్యం కల్పించేలా కార్యక్రమాన్ని రూపొందించామని వివరించారు. సివిల్స్ శిక్షణ కోసం అభ్యర్థులను గుర్తించి ఉచిత శిక్షణ, వసతి కల్పిస్తున్నామని, బ్యాంకింగ్ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి కూడా ఇదే తరహాలో సహకరిస్తున్నామని తెలిపారు. యువతలోని ప్రతిభను వెలికితీసి, వారు ఉన్నత ఉద్యోగాలు సాధించేలా ప్రోత్సహించడం ద్వారా ధర్మవరానికి మంచి పేరు తీసుకురావచ్చని చెప్పారు. క్రీడలపైనా ప్రత్యేక దృష్టి సారిస్తూ హాకీ, కబడ్డీ, క్రికెట్ వంటి క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు.

-అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ కాంప్లెక్స్.. హాకీ టర్ఫ్ ఏర్పాటుకు ప్రయత్నం...

ధర్మవరంలో క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ఆధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని ప్రతిపాదన పంపామని మంత్రి తెలిపారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని, కేలో ఇండియా పథకం కింద నిధులు సమకూర్చుకునేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు కనీసం పది ఎకరాల స్థలం అవసరమని, పట్టణానికి సమీపంలో అనువైన స్థలాన్ని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. చెన్నకేశవ స్వామి ఆలయానికి సంబంధించిన భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షిస్తూ, సాధ్యమైన చోట క్రీడా సదుపాయాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నామని తెలిపారు.

ఆధునిక హాకీ టర్ఫ్‌తో పాటు యువతకు ఉపయోగపడే క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా క్రీడాకారులు తమ ప్రతిభను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం స్థల సేకరణపై ఆలయ అధికారులు, ధర్మకర్తలతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు.

-ధర్మవరం చెరువుకు కొత్త రూపు.. 16 కిలోమీటర్ల వాకింగ్, జాగింగ్ ట్రాక్ ప్రణాళిక...

ధర్మవరం పట్టణం మధ్యలో ఉన్న చెరువును అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. చెరువు కాలుష్యం, ఆక్రమణల సమస్యలను గుర్తించి, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ద్వారా డీపీఆర్ సిద్ధం చేశామని వివరించారు. అర్బన్ ఛాలెంజ్ మోడ్ ద్వారా ప్రభుత్వ నిధులతో పాటు అవసరమైన చోట సీఎస్ఆర్ నిధులను సమకూర్చుకుని చెరువును సుందరీకరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కుటుంబాలతో కలిసి సాయంత్రం వేళల్లో గడిపేందుకు అనువుగా ఉండేలా, పలు ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. సుమారు 16 కిలోమీటర్ల వాకింగ్, జాగింగ్ ట్రాక్, క్రీడా సదుపాయాలు, ప్రజలకు ఉపయోగపడే ఇతర వసతులను కల్పించే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ధర్మవరం చెరువును పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దేందుకు అన్ని అవకాశాలను వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు.

-గౌరవప్రదమైన అంత్యక్రియల కోసం ఆధునిక స్మశానవాటిక...

ధర్మవరం ప్రజలకు గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించుకునేందుకు తగిన సదుపాయాలతో కూడిన స్మశానవాటిక అవసరమని మంత్రి తెలిపారు. గతంలో గుర్తించిన స్థలానికి సంబంధించి ప్రజల అభ్యంతరాలు రావడంతో, తిక్కస్వామి నగర్ దాటిన తర్వాత పవర్ హౌస్ సమీపంలో ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించినట్లు చెప్పారు. మున్సిపల్ శాఖ ద్వారా రెండు ఎకరాల స్థలం కేటాయించేందుకు అంగీకారం లభించిందని, అయితే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కనీసం ఐదు నుంచి పది ఎకరాల వరకు స్థలం సమకూర్చాలని ప్రయత్నిస్తున్నామని వివరించారు. ఎన్నికల అనంతరం స్థల కేటాయింపును ముందుకు తీసుకెళ్లి, గౌరవప్రదమైన అంత్యక్రియలకు అనువైన స్మశానవాటిక నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

-మహిళలు, మైనారిటీల సాధికారతకు ప్రత్యేక కార్యక్రమాలు... ధర్మవరం పాలిటెక్నిక్ కళాశాలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్....

మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. సద్భావన భవన్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను కూడా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. బీసీ భవన్ నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.కోటి సమకూర్చామని, భూమిపూజ కూడా పూర్తయిందని వివరించారు. ముస్లిం మహిళలు ఇంటి వద్ద నుంచే నైపుణ్య శిక్షణ పొందుతూ ఆదాయం సంపాదించేలా కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు అవసరమైన అవకాశాలను కల్పించడమే లక్ష్యమని చెప్పారు. ధర్మవరం పాలిటెక్నిక్ కళాశాలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అభివృద్ధి చేసి, యువతకు నైపుణ్య శిక్షణ అందించే కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూడా చర్యలు చేపడుతున్నామని వివరించారు.

-సీఎస్ఆర్ నిధులతో పార్కులు, పోలీసులకు వాహనాలు, తాగునీటి ట్యాంకర్లు...

ధర్మవరం పట్టణంలో పార్కులు, ఓపెన్ జిమ్‌లు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన సదుపాయాల కోసం సీఎస్ఆర్ నిధులను సమకూర్చామని మంత్రి తెలిపారు. పోలీసు శాఖ అవసరాలను దృష్టిలో ఉంచుకుని డ్రోన్‌ను సమకూర్చామని, శాంతిభద్రతల నిర్వహణకు ఉపయోగపడేలా ఐదు బొలెరో వాహనాలను కూడా అందించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ వాహనాలు, నీటి సరఫరాకు ట్యాంకర్లను సమకూర్చే ప్రణాళిక ఉందని వివరించారు. ప్రస్తుతం తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు దీర్ఘకాలికంగా విద్యుత్ లోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంపైనా దృష్టి సారించామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత నవంబర్‌లో సీఎస్ఆర్ ద్వారా సమకూర్చిన వాహనాలు, ఇతర సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

-ధర్మవరంలో ప్రశాంత వాతావరణం.. గతంలో ఉన్న భయాందోళనలు ఇప్పుడు లేవు...

గతంలో ధర్మవరంలో ప్రజలు, వ్యాపారులు, కుటుంబాలు ఎదుర్కొన్న భయాందోళనలతో కూడిన వాతావరణం ప్రస్తుతం లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. గతంలో ఇళ్లు నిర్మించుకునే సమయంలో అడ్డంకులు, రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో ఇబ్బందులు, అధిక వడ్డీల పేరుతో ప్రజలపై భారం మోపడం వంటి ఆరోపణలు ఉండేవని విమర్శించారు.

ప్రజలు ప్రశాంతంగా జీవించే పరిస్థితులను కొనసాగించడం, వ్యాపారాలు చేసుకునేందుకు అనుకూల వాతావరణాన్ని కల్పించడం, అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటించడం తమ ప్రభుత్వ ప్రాధాన్యాలని చెప్పారు. ధర్మవరం ప్రజలు గత అనుభవాలను గుర్తుంచుకుని, ప్రశాంతతను కాపాడుతూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై విమర్శలు చేస్తూ, గత ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించకుండా ఇప్పుడు ఎన్నికల సమయంలో ఆవేశపూరిత వ్యాఖ్యలు చేయడం వల్ల ప్రయోజనం లేదన్నారు. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అంశాలపై స్పష్టత ఇవ్వాలని, అభివృద్ధి విషయంలో తమతో చర్చకు రావాలని సవాల్ విసిరారు.

-నామినేషన్ల సమయంలో కనిపించని నాయకత్వం.. ఇప్పుడు ఆవేశపూరిత వ్యాఖ్యలా?...

స్థానిక ఎన్నికల ప్రక్రియలో నామినేషన్లు, ఉపసంహరణల సమయంలో వైఎస్సార్‌సీపీ నాయకత్వం తమ అభ్యర్థులకు అండగా నిలవాల్సిన సందర్భాల్లో ముందుకు రాలేదని మంత్రి విమర్శించారు. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే కార్యకర్తలను ఉద్దేశించి ఆవేశపూరిత వ్యాఖ్యలు చేయడం వల్ల ఏం ప్రయోజనమని ప్రశ్నించారు. "ప్రజలకు చెప్పడానికి గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ఏముంది? భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలేమిటి? వాటి గురించి మాట్లాడకుండా కేవలం విమర్శలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ప్రజలను ప్రభావితం చేయాలనుకోవడం సరికాదు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఎవరి చిత్తశుద్ధి ఏమిటో, ఎవరు అభివృద్ధి కోసం పనిచేస్తున్నారో వారికి తెలుసు" అని మంత్రి వ్యాఖ్యానించారు. ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని పనిచేస్తోందని, విమర్శలకు సమాధానం చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

-తుఫాను పరిస్థితుల్లోనూ అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి...

ఒకవైపు తుఫాను పరిస్థితులు, మరోవైపు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించడం లేదని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంత్రివర్గ సమావేశం నిర్వహించి, పెట్టుబడులు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు అనేక అంశాలపై చర్చించామని చెప్పారు.

ప్రభుత్వం నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తూ పనిచేస్తోందని, ధర్మవరం అభివృద్ధి కోసం కూడా అదే నిబద్ధతతో ముందుకు సాగుతామని తెలిపారు. రూ.109 కోట్ల తాగునీటి సమగ్ర ప్రణాళిక, రూ.232 కోట్ల పట్టణ అభివృద్ధి పనులు, మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్, వైద్య సదుపాయాలు, గృహ నిర్మాణం, చెరువు సుందరీకరణ, స్పోర్ట్స్ కాంప్లెక్స్ వంటి కార్యక్రమాలు ధర్మవరం భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని పేర్కొన్నారు.

-పరిశే సుధాకర్‌తో పాటు 48 వార్డుల్లో ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి...

ధర్మవరం మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి పరిచే సుధాకర్ గారితో పాటు 48 వార్డుల్లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ తరఫున ఎన్డీఏ కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారందరినీ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. "ధర్మవరం అభివృద్ధి మరింత వేగంగా కొనసాగాలి. పట్టణానికి కేంద్రం, రాష్ట్రం నుంచి మరిన్ని నిధులు రావాలి. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలి. రహదారులు, మురుగునీటి వ్యవస్థ, ఫ్లైఓవర్, చెరువు సుందరీకరణ, క్రీడా సదుపాయాలు, పేదలకు ఇళ్లు వంటి కార్యక్రమాలు పూర్తికావాలి. ఇందుకోసం కూటమి అభ్యర్థులు గెలవడం ఎంతో అవసరం" అని ఆయన అన్నారు. ఓటర్లు తమ వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల పార్టీ గుర్తులను గుర్తించి ఓటు వేయాలని కోరారు. బీజేపీ అభ్యర్థులకు కమలం గుర్తుపై, జనసేన అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తుపై, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ధర్మవరాన్ని ఆదర్శవంతమైన, పరిశుభ్రమైన, సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు తనకు ప్రజల ఆశీస్సులు, సహకారం అవసరమని మంత్రి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు సాగేందుకు ఎన్డీఏ కూటమికి మద్దతు ఇవ్వాలని, పరిశే సుధాకర్ తో పాటు 48 వార్డుల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

పత్తికొండ మండలంలో టీడీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం









-సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించండి:పత్తికొండ పరిశీలకులు వడ్డే సిమెంట్ పోలన్న

-పత్తికొండ, కదిలించే వార్త, అక్టోబర్ 29 :

పత్తికొండ నియోజకవర్గంలోని పత్తికొండ మండలంలో తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ, జడ్పీటీసీ అభ్యర్థి సాంబశివారెడ్డితో పాటు టీడీపీ అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పత్తికొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి ఆశీస్సులతో స్థానిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని నాయకులు కోరారు. ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పత్తికొండ నియోజకవర్గ వరిశీలకులు సిమెంట్ పోలన్నతో పాటు జడ్పీటీసీ అభ్యర్థి సాంబశివారెడ్డి, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాది అభివృద్ధి మార్క్.. వైసీపీ వాళ్లది అరాచకం







-స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటు అన్నది ప్రజలే నిర్ణయిస్తారు

-అత్మకూరు మండల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

-ఒక్క అత్మకూరు మండలంలోనే రూ.80కోట్లతో అభివృద్ధి చేశామన్న సునీత

-ఎమ్మెల్యే సునీతను కలిసిన కనగానపల్లి ఏకగ్రీవ ఎంపీటీసీలు

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 29 :

కూటమి ప్రభుత్వానిది అభివృద్ధి మార్క్ పాలన అయితే.. వైసీపీది అరాచక పాలన అని.. ఏ పార్టీకి ఓటు వేయాలన్నది ప్రజలే నిర్ణయిస్తారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఆత్మకూరు మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎమెల్యే సునీతకు కాలనీల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచారంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెండేళ్లుగా చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు మండలం ప్రజలు తనకు మంచి మెజారిటీ ఇచ్చి గెలిపించారన్నారు. ఈ రెండేన్నరేళ్ల కాలంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామంలోనూ నిరంతరాయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రోడ్లు పూర్తి చేశామన్నారు. ఒక్క ఆత్మకూరు మండలంలోనే ఈ రెండేళ్లలో ?80 కోట్లకు పైగా నిధులతో అంతర్గత రోడ్లు, బి.టి రోడ్లు, వాటర్ ప్లాంట్లు, సచివాలయాలు మరియు విద్యుత్ సబ్‌స్టేషన్లను నిర్మించామన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ డ్వాక్రా సంఘాలకు బ్యాంక్ లింకేజ్ మరియు స్త్రీ నిధి కింద ఆత్మకూరు పంచాయతీలోనే రూ.12.71 కోట్లు నేరుగా లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలో రోడ్డు కనెక్టివిటీ బలోపేతం కోసం 200కోట్లు వెచ్చించామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా 'అన్నదాత సుఖీభవ' కింద రూ.136 కోట్లు, ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ల సబ్సిడీ కోసం రూ.68 కోట్లు వంపిణీ చేశారమన్నారు. విద్యా రంగానికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ 'తల్లికి వందనం' వథకానికి రూ.110 కోట్లు కేటాయించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి జల జీవన్ మిషన్ ద్వారా ఆత్మకూరు మండల బ్రూహ పథకానికి రూ.?35 కోట్లు నిధులు కేటాయించినట్టు వివరించారు. నియోజకవర్గంలో పారిశ్రామిక ప్రగతి, ఉపాధి కల్పన కోసం రూ. 330 కోట్లతో రేమాండ్స్ వరిశ్రమను, రూ.109 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్కు, రామగిరిలో 300 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. గ్రామాల్లో మరింత ప్రగతి జరగాలంటే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు.

-ఎమ్మెల్యే సునీతను కలిసిన కనగానపల్లి ఏకగ్రీవ ఎంపీటీసీలు

కనగానపల్లి మండలానికి చెందిన ఏకగ్రీవ ఎంపీటీసీలు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసారు. నియోజకవర్గ వ్యాప్తంగా 24మోట్ల ఎంపీటీసీలు ఏకగ్రీవం కాగా.. ఇందులో కనగానవల్లి మండలానికి చెందిన వారు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. తగరకుంట ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సాకే స్వాతి, వేపకుంట ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన చిన్న కుళ్లాయప్ప, కే.ఎన్.పాళ్యం ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన జోగి ఆంజనప్పలు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన ఎంపీటీసీలకు శాలువాలు కప్పి అభినందనలు తెలుపుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.

12వ డివిజన్‌లో కూటమి అభ్యర్థి శ్రీమతి ఎస్.శ్యామల కి మద్దతుగా విస్తృత ప్రచారం...







-జిల్లా అధ్యక్షుడు, అహుడా చైర్మన్ టిజటీ.సీ.వరుణ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 29 :

ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన జనసేన జిల్లా అధ్యక్షుడు, అహుడా చైర్మన్ శ్రీ టీ.సీ.వరుణ్, సీనియర్ నాయకులు శ్రీ కాయగూరల లక్ష్మీవతి, జనసేన నాయకుడు కృష్ణ చైతన్ మేయర్ అభ్యర్థి శ్రీ అజేష్ యాదవ్ కి కమలం గుర్తుపై ఓటు వేయండి... కార్పొరేటర్ అభ్యర్థి శ్రీమతి ఎన్.శ్యామల కి గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి... ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ముందడుగు... 12వ డివిజన్‌లో కూటమి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తల సమన్వయ ప్రచారం... ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన నగర, జిల్లా కమిటీ సభ్యులు నాయకులు జనసైనికులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...



డంపింగ్ యార్డ్ రహిత అనంతపురంని చూపిస్తాం









- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొచ్చి వైసిపి నోరు మూయిస్తాం

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దగ్గుపాటి హామీలు

-నగరంలోని 37, 36, 38, 39 డివిజన్లలో హోరెత్తిన ప్రచారం

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 29 :

డంపింగ్ యార్డ్ రహిత అనంతపురం తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొచ్చి, వైసిపి నోరు మూయిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన నగరంలోని పలు డివిజన్లలో విస్తృతంగా పర్యటించారు. ఈ ప్రచార కార్యక్రమాలు నగర మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న గారి ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగాయి. 37, 36, 38, 39 డివిజన్లలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీల్లో ప్రజల నుంచి అనూహ్య స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, గత రెండున్నర ఏళ్ల కూటమి పాలనలో అనంతపురం నగరంలో రూ. 350 కోట్లతో రికార్డు స్థాయిలో రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు కల్పించామన్నారు. నగర సమగ్ర వికాసానికి, డంపింగ్ యార్డ్ రహిత అనంతపురాన్ని చూపాలన్నా ఇక్కడ బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ బాబు గెలవడం చారిత్రాత్మక అవసరమని, ఆయన ఉంటేనే కేంద్రం నుండి నిధుల వరద వస్తుందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ. 10 లక్షల కోట్ల మేర అసాధారణ అప్పులు చేసి రాష్ట్రాన్ని ముంచడం వల్లే నిధులు లేక నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి కాలేదని.. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆ ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. పార్కులను కూడా భారీగా డెవలప్‌మెంట్ చేస్తామని భరోసా ఇచ్చారు. నాలుగు సార్లు ఎంపీగా, ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచిన వైసిపి నేత అనంత వెంకటరామిరెడ్డి నగరానికి చేసింది ఏమీ లేదని, వంకర టింకర రోడ్లు వేయించి, తన తండ్రి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం తప్ప ఆయన మార్క్ ప్రగతి శూన్యమని ఎద్దేవా చేశారు. వారికి అభివృద్ధిపై కనీస అవగాహన లేకనే తమపై అడ్డగోలు విమర్శలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై అరాచకాల ఆరోపణలు చేస్తున్న వైసిపి నేతలే గతంలో కంటి అద్దాల దుకాణాలకు, ఇళ్లకు సంబంధించి దౌర్జన్యంగా డబుల్ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని ఆరోపించారు. అనంత వెంకటరామిరెడ్డి ఇల్లు ఐటీఐ ప్రాంగణంలో ఉందని, దానిపై త్వరలోనే అధికారికంగా పూర్తి స్థాయి సర్వే నిర్వహిస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. అలాగే వెంకటరామిరెడ్డి గతంలో బీసీలను ఇబ్బంది పెట్టిన విషయాలను ప్రస్తావించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, సుమారు రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులతో భారీగా ఉద్యోగాల కల్పన జరగబోతోందన్నారు. పరిశ్రమలు కూడా వేగంగా వస్తున్నాయని, రాబోయే రెండేళ్లలో రాష్ట్ర ప్రగతి ఊహించని స్థాయిలో మారుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న మాట్లాడుతూ, నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి ఎన్నికల ప్రచారానికి ప్రజల నుండి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై అత్యంత అద్భుతమైన అభిప్రాయం ఉందని, తామంతా కూటమి అభ్యర్థులనే భారీ మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చెబుతున్నారన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు చేసిన చారిత్రాత్మక అభివృద్ధిని, ఈ రెండున్నరేళ్ల కూటమి సాధించిన ప్రగతిని ప్రజలు గుర్తుంచుకున్నారని, కచ్చితంగా అనంతపురం కార్పొరేషన్‌లో మేయర్ పీఠంతో పాటు అన్ని డివిజన్ స్థానాల్లోనూ కూటమి క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశార

ఎమ్మెల్యే దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మీ ప్రచారానికి అనూహ్య స్పందన



-3వ రోజు ప్రచారంలో దగ్గుపాటి శ్రీలక్ష్మీ జోరు

-45, 48, 49, 50, 53, 51 డివిజన్లలో ఇంటింటికీ వెళ్లిన శ్రీలక్ష్మీ

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 29 :

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మీ ప్రచారానికి



ప్రజల నుంచి అనూహ్య స్పందన కనిపిస్తోంది. మూడు రోజులుగా ఆమె నగరంలోని పలు డివిజన్లల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మూడవ రోజు నగరంలోని 45, 48, 49, 50, 53, 51వ డివిజన్లలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రచారం చేశారు. స్థానిక మహిళా నేతలు, కూటమి నాయకులతో కలిసి ఆమె ప్రతి ఇంటికీ తిరుగుతూ ఓటర్లను కలిశారు. 45వ డివిజన్ అభ్యర్థి దాదా ఖలందర్, 48వ డివిజన్ అభ్యర్థి చేపల సంగీత, 49వ డివిజన్ అభ్యర్థి బషిరూన్, 50వ డివిజన్ అభ్యర్థి యస్.శ్రీలక్ష్మి, 53వ డివిజన్



జనసేన అభ్యర్థి తేజ రాయల్, 51వ డివిజన్ జనసేన అభ్యర్థి మురళి ఇతర నాయకులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. దగ్గుపాటి శ్రీలక్ష్మికి మహిళా ఓటర్లను ఆకర్షించే విధంగా వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ ముందుకుసాగారు. పలు కాలనీల్లో మహిళలు ఆమెకు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ మాట్లాడుతూ నగరంలో గతానికి ఇప్పటికీ ఉన్న పరిస్థితులను గమనించాలన్నారు. మారు మూల కాలనీల్లో సైతం ఎమ్మెల్యే



దగ్గుపాటి చేసిన అభివృద్ధి కనిపిస్తోందన్నారు. అలాగే ఈ రెండున్నరేళ్లలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసిందన్నారు. నగరం మరింత అభివృద్ధి చెందాలంటే.. ఇక్కడ కూటమి అభ్యర్థులు గెలవాలన్నారు. కేంద్రం నుంచి సహకారం కావాలంటే నగర మేయర్ గా అజేష్ గెలిస్తేనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రజలను ఆమె విజ్ఞప్తి చేశారు.

వైసీపీ గెలుస్తుందని ఆ నాయకులు పగటి కలలు కంటున్నారు













-వంకర టింకర రోడ్లు, తండ్రి విగ్రహం తప్ప అనంత చేసిందేంటి

-ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఘాటు విమర్శలు

-13, 12, 8, 2వ డివిజన్లలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

-ఎమ్మెల్సీ సోము వీర్రాజు, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ తో కలిసి ప్రచారం ఎన్నికల ప్రచారం

-ప్రజల నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటికి అనూహ్య స్పందన

-ఎయిర్ పోర్ట్, ఓఆర్ఆర్, రైల్వేజంక్షన్ వస్తుందన్న దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 29 :

మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ గెలుస్తుందని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి పగటి కలలు కంటున్నారని అనంతవురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు, కూటమి పార్టీల నాయకులతో కలిసి ఆయన ఇవాళ నగరంలోని 13, 12, 8, 2వ డివిజన్లలో ఆయన ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా డివిజన్ల అభ్యర్థులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించగా ప్రజల నుంచి అనూహ్య స్పందన కనిపించింది. ఎక్కడక్కడ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల కూటమి పాలనలో నగరంలో రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ దీపాలు వంటి మౌళిక వసతులకే 300కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. 15-20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్నో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించామని స్పష్టం చేశారు. నగరంలో కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేశామని, ఇంకా మిగిలి ఉన్న పెండింగ్ వనులను వేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో నగరంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని విమర్శలు చేశారు. గతంలో జగన్ రెడ్డి హయాంలో స్థానిక ఎన్నికల సమయంలో ఓటర్లను కనీసం బూత్‌లలోకి రానివ్వకుండా, నామినేషన్లు వేయనివ్వకుండా 80-85 శాతం స్థానాలను దౌర్జన్యంగా ఏకగ్రీవాలు చేసుకున్నారని మండిపడ్డారు. కానీ నేడు చంద్రబాబు నాయుడు నామినేషన్లు వేసేందుకు పోలీసు సెక్యూరిటీ ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అల్లర్లు జరుగుతున్నవన్నీ వైసిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉన్న చోట్లేనని, కూటమి నాయకులు ఎక్కడా గొడవలు చేయలేదన్నారు. ఈ గొడవలను బూచిగా చూపి స్థానిక ఎన్నికలను ఆపాలని వైసిపి కుట్ర చేస్తోందని, ఎన్నికలు ఆగిపోతే కేంద్ర నిధులు రావు, తద్వారా అభివృద్ధి ఆగిపోవాలన్నదే వారి ప్రధాన టార్గెట్ అని ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మళ్లీ తామే గెలుస్తామని పగటి కలలు కంటున్నారని..గత సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇలాగే కలలు కన్నారని.. కానీ తాము 23 వేల ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించామని గుర్తుచేశారు. నాలుగు సార్లు ఎంపీగా, ఒకసారి ఎమ్మెల్యేగా చేసిన వెంకటరామిరెడ్డి అనంతపురానికి ఏం చేశారో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఆయన చేసింది కేవలం వాళ్ల నాన్న విగ్రహం పెట్టుకోవడం మాత్రమేనని ఎద్దేవా చేశారు. జాతీయ రహదారి విస్తరణ కూడా గత టీడీపీ ప్రభుత్వంలోనే మంజూరైందని, వైసిపి హయాంలో ఎక్కడ డబ్బు ఇస్తే అక్కడ వంకర తిరుగుతూ వంకర టింకర రోడ్లు వేయించారని ఆరోపించారు. తాము గర్వంగా చెప్పుకునేలా నగరంలో 80 ఫీట్ రోడ్డు, రుద్రంపేట రోడ్డును వేయించామని, 30 ఏళ్ల నాటి కఠినమైన డంపింగ్ యార్డ్ సమస్యను క్లియర్ చేస్తున్నామన్నారు. నడిమి వంక, మరువ వంకలకు సైడ్ వాల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అజేష్ బాబు మేయర్ కాబోతున్నారని, దాంతో ఢిల్లీ చూపు కచ్చితంగా అనంతపురం వైపు మళ్లుతుందన్నారు. రాబోయే రోజుల్లో నగరానికి ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే జంక్షన్ వస్తాయని భరోసా ఇచ్చారు. అనంతపురం చెరువు కట్టను అద్భుతమైన ట్యాంక్ బండ్‌గా మారుస్తామని, నేషనల్ పార్కును మరింత అభివృద్ధి చేసి, డంపింగ్ యార్డు స్థానంలో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ మరియు పార్కు తీసుకొస్తామన్నారు. నగర సమగ్ర వికాసానికి కూటమి పద్ద స్పష్టమైన ప్రణాళిక ఉందని, మేయర్ అభ్యర్థితో పాటు 62 స్థానాల్లో ఘనవిజయం సాధించి 100 % స్ట్రైక్ రేట్ తో ఫలితాలు సాధించబోతున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు.

రాయదుర్గం పట్టణంలోని 32వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఏపిఎస్ఆర్టీసి జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు









-కూటమి పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపు

రాయదుర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 29 :

రాయదుర్గం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు రాయదుర్గం పట్టణంలోని 32వ వార్డులో జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలతో నేరుగా కలుస్తూ వారిని ఆప్యాయంగా మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల విజయానికి మద్దతు కోరారు. ఈ సందర్భంగా స్థానికులతో ముచ్చటిస్తూ పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ కూటమి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వివిధ వర్గాల ప్రజలతో నేరుగా మాట్లాడటం ద్వారా వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ, ప్రజలకు చేరువయ్యేలా పూల నాగరాజు చేపట్టిన ఈ వినూత్న ప్రచార కార్యక్రమం స్థానికంగా ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ తెదేపా నాయకులు, జనసేన మరియు బిజెపి పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉక్కుపాదం

-జిల్లా ఎస్పీ పి.జగదీష్

-అల్లర్ల నిరోధక బృందాలతో పోలీసుల భారీ విన్యాసాలు

-ఏ.ఆర్ విభాగం ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన సిబ్బంది, నూతనంగా ఎంపికైన కానిస్టేబుళ్లతో ప్రత్యేక 'యాంటీ రైయట్' బలగాలు

-ఆకస్మికంగా ఆందోళనలు, హింసాత్మక ఘటనలు ఎదురైతే క్షణాల్లో స్పందించి పరిస్థితిని అదుపులోకి తెచ్చేలా ఈ శిక్షణ

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 29 :



చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నించినా సహించేది లేదని హెచ్చరిస్తూ పోలీస్ యంత్రాంగం సన్నాహక విన్యాసాలు చేపట్టింది. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ గారి ఆదేశాల మేరకు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పర్యవేక్షణలో ఈ శిక్షణ కొనసాగింది. ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన ఏఆర్ సిబ్బంది, నూతన కానిస్టేబుళ్లతో ప్రత్యేక 'యాంటీ రైయట్' (అల్లర్ల నిరోధక) బలగాలను రంగంలోకి దించారు. స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం నిర్వహించిన అల్లర్ల నిరోధక ప్రత్యక్ష విన్యాసాలు (యాంటీ రైయట్ డ్రిల్) కంటికి రెప్పలా రక్షణ కల్పించేలా సాగాయి. ఆకస్మికంగా ఆందోళనలు, హింసాత్మక ఘటనలు ఎదురైతే క్షణాల్లో స్పందించి పరిస్థితిని అదుపులోకి తెచ్చేలా ఈ శిక్షణ సాగింది. గుంపులను చెల్లాచెదురు చేయడం, భాష్పవాయు ప్రయోగం, వాటర్ క్యానన్ల వినియోగం, ప్రతికూల పరిస్థితుల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించడంపై అధికారుల పర్యవేక్షణలో సిబ్బందికి ఆచరణాత్మక శిక్షణ ఇచ్చారు.

రాజీ పడేదే లేదు : జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణే పోలీసు వ్యవస్థ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. అల్లర్లు సృష్టించే మూకల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. కొత్తగా చేరిన కానిస్టేబుళ్లకు ఈ తరహా ఆచరణాత్మక శిక్షణ అత్యంత క్లిష్ట సమయాల్లో సమర్థవంతంగా పనిచేసేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ వవన్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.



లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలి

-జాయింట్ కలెక్టర్ ని.విష్ణుచరణ్..

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 29 :

మున్సిపాలిటీ ఎన్నికల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ని.విష్ణుచరణ్ ఆదేశించారు. గురువారం గుత్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను, రిసెప్షన్ మరియు మెటీరియల్ పంపిణీ కేంద్రాలను అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్ తో కలిసి జాయింట్ కలెక్టర్ ని.విష్ణుచరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ మరియు మెటీరియల్ పంపిణీ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని వలు సూచనలను జారీ చేశారు. ఈ సందర్భంగా రిసెప్షన్ మరియు మెటీరియల్ పంపిణీ కేంద్రం వద్ద ఏవిధమైన జాగ్రత్త చర్యలు తీసుకున్నారు, తదితర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, తహసిల్దార్ వుణ్యవతి, ఎలక్షన్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సత్యసాయి జిల్లాలో అక్టోబర్ 30న మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని అందుబాటులో ఉంచడమైనది

-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,అక్టోబర్, 29:

శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని అర్హులైన సర్వీసు ఓటర్లకు మరియు ఎన్నికల విధుల్లో పాల్గొను సిబ్బందికి ఉద్దేశించిన పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి, రేపు శుక్రవారం (30.10.2026) జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని ఆయా మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో ఈ సదుపాయాన్ని అందుబాటులో ఉంచడమైనది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి దరఖాస్తు చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది మరియు ఇతర అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరింది.సమయం: ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు. ప్రదేశం: సంబంధిత మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు (వీణం0 గాటటఅఎవం). సర్వీసు ఓటర్లు సంబంధిత ఎంపీడీఓ కార్యాలయాలలో ఎన్నికల విధులకు కేటాయించిన ఉత్తర్వులతో ఓటరు గుర్తింపు కార్డు లేదా ఇతర అధికారిక గుర్తింపు వత్రాలతో హాజరై, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది. నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియ నిర్వహించడానికి అన్ని మండల కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు మరియు గట్టి భద్రతను పూర్తి చేయడం జరిగింది.



శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

మిషన్ ఇంద్రధనుష్, ఏబీ-పీఎంజేవై అమలుపై జిల్లా కలెక్టర్ సమీక్ష

-వైద్యారోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

-ప్రభుత్వ ఆరోగ్య పథకాలు అర్హులందరికీ అందాలి

-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 29:

గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లోశ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మిషన్ ఇంద్రధనుష్, ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన (ఆదీ-ఞావీ-జీఞ్) మరియు శ్రీ సత్యసాయి జిల్లాలో హెచ్ఐవి పరిస్థితిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబడింది. చిన్నపిల్లలు మరియు గర్భిణీ స్త్రీలకు నిర్దేశిత టీకాలు అందించడం, టీకాలు అందని వారిని గుర్తించడం, 100 శాతం టీకాల లక్ష్య సాధనకు అవసరమైన చర్యలు చేపట్టడం. అర్హులైన లబ్ధిదారులకు ఆరోగ్య సేవలు అందించడం, ఆరోగ్య పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, అర్హులైన వారికి పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవడం. జిల్లాలో హెచ్ఐవి నివారణ, పరీక్షలు, కౌన్సెలింగ్, చికిత్స సేవలు మరియు ప్రజల్లో అవగాహన కార్యక్రమాల అమలుపై సమీక్షించడం. హెచ్ఐవి బాధితులకు వివక్ష లేకుండా వైద్య సేవలు అందించడం, అవసరమైన చికిత్సను నిరంతరం కొనసాగించేలా చర్యలు తీసుకోవడం. జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత సమయంలో సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ ఆరోగ్య పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో సూచించారు. ఈ సమావేశంలో డిఎంఅహెచ్ఓ ఫైరోజా బేగం , ఐసీడీఎస్ పిడి ప్రమీల,సీడీపీఓలు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి మరియు వైద్యాధికారులు పాల్గొన్నారు



శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710